తెలంగాణ స్వరాష్ట్ర సమరయోధ పత్రిక
# జనంసాక్షి
www.janamsakshi.org
మెదక్ - మహబూబ్‌నగర్
సంగారెడ్డి | సిద్దిపేట
జోగులాంబ గద్వాల
వనపర్తి | నారాయణపేట
నాగర్ కర్నూల్
మంగళవారం
02 డిసెంబర్ 2025
పేజీలు : 10
Follow :



## మహిళా సాధికారతకు పెద్ద ఊతం

### అదనంగా 448 ఆర్టీసీ అద్దె బస్సుల కేటాయింపు

**హుస్నాబాద్ డిసెంబర్ 1 జనం సాక్షి:**
గ్రామీణ మహిళలకు స్థిరమైన ఆదాయ మార్గాలను కల్పిస్తూ, రాష్ట్రంలో మహిళా సాధికారతను మరింత బలోపేతం చేసే దిశగా తెలంగాణ ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకుంది. ఇప్పటికే విజయవంతంగా నడుస్తున్న 152 ఆర్టీసీ అద్దె బస్సులతో పాటు, మరో 448 బస్సులను మహిళా స్వయం సహాయక సంఘాలకే అప్పగించేందుకు ప్రభుత్వం సిద్ధమైంది. ఈ ప్రక్రియ తుది దశలో ఉన్నట్లు అధికారులు వెల్లడించారు. ఈ క్రమంలో సెర్ప్ సీఈఓ దివ్యా దేవరాజన్, ఆర్టీసీ ఎండీ నాగిరెడ్డికి లేఖ రాస్తూ, మండల మహిళా సమాఖ్యలు కొత్తగా కొనుగోలు చేసిన 448 బస్సులను ఆర్టీసీకి అద్దెకు ఇవ్వడానికి సిద్ధంగా ఉన్నట్లు తెలియజేశారు. అనుమతులు లభించగానే ఆర్టీసీ వాటిని స్వాధీనం చేసుకోనుంది. ఇందిరా మహిళా శక్తి పథకంలో భాగంగా అమలు చేస్తున్న ఈ కార్యక్రమం మహిళలకు నిరంతర ఆదాయాన్ని అందించడమే ప్రధాన ఉద్దేశ్యం. ఒక్కో బస్సు ద్వారా నెలకు సుమారు రూ.70,000 అద్దె ఆదాయం మహిళా సంఘాలకు లభించడంతో, గ్రామీణ మహిళల ఆర్థిక స్వావలంబనకు ఇది కీలకంగా మారింది. మహిళా సమాఖ్యల ద్వారా నడుస్తున్న 152 బస్సులు మంచి ఫలితాలు ఇవ్వడంతో, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆదేశాల మేరకు మిగతా 448 బస్సుల నిర్వహణ బాధ్యతలను కూడా మహిళా సంఘాలకు అప్పగించాలని ప్రభుత్వం నిర్ణయించింది. ఈ నిర్ణయంపై రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్, మహిళా–శిశు సంక్షేమ శాఖ మంత్రి డా. దనసరి సీతక్క హర్షం వ్యక్తం చేశారు. మహిళలకు ఆర్థిక బలాన్ని మాత్రమే కాదు, ప్రజా రవాణా వ్యవస్థలో ప్రత్యక్ష భాగస్వాములుగా మారే అవకాశం ఈ నిర్ణయం కల్పిస్తోందని వారు పేర్కొన్నారు. భవిష్యత్తులో ఈ పథకాన్ని మరింత విస్తరించి, మరిన్ని మహిళా సంఘాలకు అవకాశాలు కల్పించేందుకు ప్రభుత్వం కట్టుబడి ఉందని ఇద్దరు మంత్రులు స్పష్టం చేశారు. మహిళలు స్వయం సమృద్ధిని సాధించి, రాష్ట్ర అభివృద్ధిలో మరింత భాగస్వామ్యం కావడం ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని వారు తెలిపారు.



## ధాన్యం కొనుగోలు వేగవంతం చేయాలి



**జిల్లా కలెక్టర్ విజయేందిర బోయి**

**మహబూబ్ నగర్ బ్యూరో డిసెంబర్ 01 (జనం సాక్షి)**
వానాకాలం సీజన్ ధాన్యం కొనుగోళ్లు వేగవంతం చేయాలని జిల్లా కలెక్టర్ విజయేందిర బోయి అధికారులను ఆదేశించారు.
సోమవారం జిల్లా కలెక్టర్ కార్యాలయం వి.సి.కాన్ఫరెన్స్ హాల్‌లో రెవెన్యూ అదనపు కలెక్టర్ మధుసూదన్ నాయక్‌తో కలిసి పౌర సరఫరాల శాఖ, మార్కెటింగ్, ఐ.కే.పి., సహకార శాఖ, మిల్లర్‌లతో సమావేశం నిర్వహించి ధాన్యం కొనుగోళ్లపై సమీక్షించారు. ధాన్యం కొనుగోలు కేంద్రంకు వచ్చిన వెంటనే నాణ్యతా ప్రమాణాలు, తేమ శాతం ఉన్న ధాన్యం కాంటా వేయాలని అన్నారు. తుపాన్ ప్రభావం దృష్ట్యా వర్షం పడితే ధాన్యం తడవకుండా టార్పాలిన్‌లు సిద్ధంగా ఉంచుకోవాలని అన్నారు. ధాన్యం కొనుగోలు చేసి మిల్లుకు పంపించాలని అన్నారు.
మిల్లర్ లు వచ్చిన ధాన్యమును వెంటనే దిగుమతి చేసుకొని ఓ.పి.ఎం.ఎస్.లో అంగీకరిస్తేనే రైతులకు మద్దతు ధర విడుదల చేయడానికి ఉంటుందని కాబట్టి మిల్లర్లందరు సహకరించాలని చెప్పారు. ధాన్యం కొనుగోలులో రైతులకు ఎటువంటి ఇబ్బంది లేకుండా కొనుగోలు కేంద్రాల నిర్వాహకులు తగు చర్యలు తీసుకోవాలని,కొనుగోళ్లలో ఎటువంటి నిర్లక్ష్యం వహించినా చర్యలు తప్పవని ఆమె హెచ్చరించారు.
పత్తి కొనుగోళ్లపై సమీక్షించారు.పత్తి 7 క్వింటాళ్ల పై దిగుబడి ఉంటే రైతు వ్యవసాయ విస్తరణ అధికారి ధృవీకరించిన సర్టిఫికెట్‌తో కొనుగోలుకు తీసుకురావాలని తెలిపారు. మొక్క జొన్న కొనుగోళ్ల పై సమీక్షించి వేగంగా కొనుగోళ్ళు చేయాలని అన్నారు. సంబంధిత అధికారులు కొనుగోలు కేంద్రాలు సందర్శించి సమస్యలు ఉంటే పరిష్కరించాలని ఆదేశించారు.
సమావేశంలో రెవెన్యూ అదనపు కలెక్టర్ మధుసూదన్ నాయక్, జిల్లా పౌర సరఫరాల అధికారి గంప శ్రీనివాస్, పౌరసరఫరాల సంస్థ డి.ఎం.రవి నాయక్, జిల్లా వ్యవసాయ అధికారి వెంకటేష్, జిల్లా సహకార అధికారి కృష్ణ, డి.ఆర్.డి. ఓ నర్సింహులు, మార్కెటింగ్ అధికారిని బాలమణి,జిల్లా సహకార ఆడిట్ అధికారి టైటస్ పాల్ తదితరులు పాల్గొన్నారు.

## నామినేషన్ కేంద్రాలను తనిఖీ చేసిన జిల్లా కలెక్టర్

**మల్దకల్ డిసెంబరు 1(జనంసాక్షి)**
గ్రామపంచాయతీ ఎన్నికల్లో పోటీ చేసేందుకు నామినేషన్ వేసిన ప్రతి అభ్యర్థికి ఎన్నికల వ్యయముల ఖాతా నిర్వహణ పత్రాలను విధిగా అందజేయాలని జిల్లా కలెక్టర్ బి.ఎం.సంతోష్ అన్నారు.సోమవారం మల్దకల్ మండల కేంద్రంలోని గ్రామ పంచాయతీ భవనంలో ఏర్పాటు చేసిన మల్దకల్ 1,ఎంఈఓ కార్యాలయంలో ఏర్పాటు చేసిన మల్దకల్ 2,తాటికుంట గ్రామ పంచాయతీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన నామినేషన్ కేంద్రాలను కలెక్టర్ పరిశీలించారు. ఆయా గ్రామ పంచాయతీలలో సర్పంచ్, వార్డు స్థానాలకు కేటాయించిన రిజర్వేషన్స్ ప్రకారం సంబంధిత అభ్యర్థుల నుంచి నామినేషన్లను స్వీకరిం చాలనీ రిటర్నింగ్ అధికారులకు సూచించారు.పోటీ చేయు అభ్యర్థుల నుంచి అవసరమైన ధృవ పత్రాలను తీసుకొని విధిగా దరఖాస్తుకు జత పరచాలని,డిక్లరేషన్ తప్పనిసరిగా తీసుకోవాలన్నారు. నామినేషన్ వేసిన అభ్యర్థులతో నిర్దేశిత డిపాజిట్ తీసుకొని తగిన రసీదును ఇవ్వాలని పేర్కొన్నారు. నామినేషన్ కేంద్రంలోకి అభ్యర్థితో పాటు మరో ఇద్దరిని మాత్రమే అనుమతించాలని సూచించారు. నామినేషన్



వేసే అభ్యర్థులు సంబంధిత గ్రామ పంచాయతీకి చెల్లించాల్సిన పన్నులను పెండింగ్ లేకుండా కట్టించుకోవాలన్నారు. ఎన్నికల ప్రవర్తన నియమావళి,ఇతర అంశాలపై ముద్రించిన పత్రాలను నామినేషన్ వేసిన వారికి అందజేయాలన్నారు. ఆయా గ్రామ పంచాయతీలకు సంబంధిం చిన ఓటరు జాబితాను పరిశీలించారు. నామినేషన్ వేసిన అభ్యర్థుల వివరాలను నోటీసు బోర్డులో ఏ రోజుకు ఆరోజు అతికించాలన్నారు. హెల్ప్ డెస్క్‌ను పరిశీలించి నామినేషన్ వేసేందుకు వచ్చే వారికి అవసరమైన సలహాలు అందజేయాలని అక్కడి సిబ్బందికి సూచించారు. నామినేషన్స్ వేసిన అభ్యర్థుల వివరాలను టీ పోల్ యాప్‌లో నమోదు చేయాలన్నారు. ఈ పర్యటనలో మల్దకల్ ఎంపీడీవో ఆంజనేయ రెడ్డి,ఎంఈఓ సురేష్, ఇతర అధికారులు,తదితరులు పాల్గొన్నారు.



## గ్రామాల్లో ఎన్నికల సందడి

### అభ్యర్థులు పోటీ జేబులు లూటీ !


**పెబ్బేరు డిసెంబర్ 1 (జనం సాక్షి)**
స్థానిక ఎన్నికల నేపథ్యంలో గ్రామాల్లో సందడి మొదలైంది. ఎనక అభ్యర్థులు ఎవరన్నది తెలియకపోవడంతో సందిగ్ధం నెలకొంది. రిజర్వేషన్లు తారు మార్ కావడంతో సర్పంచ్‌గా పోటీ చేసే అభ్యర్థులు హుషా రుగా ఉన్నప్పటికీ ఆర్థిక పరిస్థితి వైపు చూస్తున్నారు. ప్రజల్లో బలంగా ఉన్నప్పటికీ ఆర్థిక పరిస్థితి పైనే ఎన్నికల ఆధారపడి ఉంటుందని అంచనాలు ఉన్నాయి. మొన్నటి వరకు రాజకీయాల్లో రాణించినప్పటికీ పార్టీలు మద్దతు ద్వారానే గెలుపు సాధిస్తాయని భావిస్తున్నారు. గతంలో టిఆర్ఎస్ పార్టీ మద్దతుతో సర్పంచ్ స్థానాలను కైవసం చేసుకున్నారు. ప్రస్తుత పరిస్థితి అధికార పార్టీ కాంగ్రెస్ వైపు ప్రజలు మొగ్గు చూపిస్తున్నారని ప్రచారం నెలకొంది. ఏదేమైనా గ్రామాల్లో మూడు విడతల్లో జరిగే సర్పంచ్ ఎన్నికలకు అభ్యర్థులు పోటీ చేస్తున్నప్పటికీ వారి జేబులు లూటీగా మారే పరిస్థితి లేకపోలేదని అభిప్రాయం నెలకొంది.

**ఎమ్మెల్యేలు చింతా ప్రభాకర్, మాణిక్ రావు**

**కలెక్టర్, ఎస్పీకి వినతి**

## 'సిగాచి' బాధితులకు పరిహారం చెల్లించాలి

**సంగారెడ్డి టౌన్, డిసెంబర్ 01 (జనం సాక్షి)**
సిగాచి పేలుడు బాధితులకు ఇస్తామన్న రూ.కోటి పరిహారం ఏమైందని సంగారెడ్డి ఎమ్మెల్యే చింతా ప్రభాకర్ ప్రభుత్వాన్ని ప్రశ్నించారు. నాలుగు మాసాలు గడిచినా బాధితులకు



పరిహారం అందలేదని మండిపడ్డారు. సిగాచి పేలుడు బాధితులకు ప్రభుత్వం ప్రకటించిన పరిహారం చెల్లించాలని జిల్లా కలెక్టర్ ప్రావీణ్యకు, జిల్లా ఎస్పీ పరితోష్ పంకజ్ కు ఎమ్మెల్యేలు చింతా ప్రభాకర్, మాణిక్ రావులు కలసి వినతి పత్రం సోమవారం అందజేశారు. ఆగమేఘాల మీద సీఎం రేవంత్ రెడ్డి సిగాచి పేలుడు బాధితులకు రూ. కోటి రూపాయలు ఇస్తామని చేతులు దులుపుకున్నారని ఎమ్మెల్యే చింత ప్రభాకర్ అన్నారు. సిగాచి పేలుడు ఘటనలో మృతి చెందిన కుటుంబాలకు 25 లక్షలు కంపెనీ నుంచి ,ఒక లక్ష రూపాయలు మాత్రమే ప్రభుత్వం తరుపున ఇచ్చారని మిగతా పరిహారం కోసం బాధిత కుటుంబ సభ్యులు కళ్ళల్లో వత్తులు వేసుకుని చూస్తున్నారని ఎమ్మెల్యే పేర్కొన్నారు. ఘటన స్థలానికి సీఎం రేవంత్ రెడ్డి, జిల్లా మంత్రి సంబంధిత మంత్రులు, అధికారులు వచ్చినా ... !ఈరోజు వరకు సమస్య పరిష్కారం కాకపోవడం ప్రభుత్వ నిర్లక్ష్యానికి నిదర్శనం అన్నారు. వెంటనే ప్రభుత్వం ప్రకటించిన పరిహారం చెల్లించాలని వారు డిమాండ్ చేశారు. ఎమ్మెల్యే మాణిక్ రావు మాట్లాడుతూ... సిగాచి పరిశ్రమ ఘటనలో మిగతా 3లో..

## ఎన్నికల వేళ ప్రజావాణి కార్యక్రమం రద్దు

- జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్

**నాగర్ కర్నూల్, డిసెంబర్ 1 (జనంసాక్షి):**



నాగర్ కర్నూల్ జిల్లా సమీకృత కార్యాలయాల సముదాయంలో సోమవారం నిర్వహించే ప్రజావాణి కార్యక్రమాన్ని రద్దు చేసినట్లు జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్ ఒక ప్రకటనలో తెలిపారు. జిల్లాలో గ్రామ పంచాయతీ ఎన్నికలు కొనసాగుతున్న నేపథ్యంలో సమస్యల పరిష్కారం కోసం ప్రజల నుంచి వినతులను స్వీకరించే ప్రజావాణి కార్యక్రమాన్ని రద్దు చేసినట్లు ఆయన పేర్కొన్నారు. ప్రజావాణి కార్యక్రమం రద్దయిన విషయాన్ని జిల్లా ప్రజలు గమనించాలని ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్ సూచించారు.

## అట్ట హాసంగా అపిరెడ్డిపల్లి సర్పంచ్ పదవికి గవినోల్ల సంజీవ్ నామినేషన్



**నారాయణపేట డిసెంబర్ 1(జనం సాక్షి):**

నారాయణపేట మండలం అపిరెడ్డిపల్లి గ్రామ పంచాయతీ బిఆర్ఎస్ బలపరిచిన గవినోళ్ల సంజీవ్ మద్దతు దారులతో కలిసి సోమవారం నామినేషన్ దాఖలు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామ అభివృద్ధే తన లక్ష్యం అని అన్నారు. తనను గెలిపిస్తే అందరి సహకారంతో గ్రామాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేస్తానని అన్నారు. ఈ కార్యక్రమ ంలో బి అర్ ఎస్ నాయకులు సుభాన్ రెడ్డి, విశ్వనాథ్, మాజీ ఎంపిటిసి బాలప్పా, మాజీ సర్పంచ్ హన్మంతు,మార్కెట్ డైరెక్టర్ అడివప్ప,నాయకులు బాలప్ప,బాల్ రాజ్,రాము,నర్సింహ తదితరులు పాల్గొన్నారు.

## గీతజయంతిని ప్రభుత్వపరంగా నిర్వహించాలి

**నారాయణపేట డిసెంబర్ 1 (జనం సాక్షి):**

గీత జయంతిని ప్రభుత్వ పరంగా నిర్వహించాలని భగవద్గీతను ప్రతి పాఠశాలల్లో విద్యార్థులకు బోధించాలని యోగి అచ్యుత ఆశ్రమ సాధకులు విద్యశ్రీ గోవర్ధన్ శారి కోరారు. సోమ వారం జిల్లాకేంద్రంలోని సద్గురు అవధూత నరసింహ స్వామి మఠంలో గాన గంధర్వులు ఎస్పి బాలు అభిమాన సంఘం రాష్ట్ర అధ్యక్షులు మహి పాల్ రెడ్డి ఆధ్వర్యంలో గీత జయంతి వేడుకలు వైభవంగా నిర్వహించారు. అంతకు ముందు శ్రీ కృష్ణ పరమాత్ముని చిత్ర పటానికి భగవద్గీత గ్రంథాలకు పూజ లు నిర్వహించి భక్తులకు భగవద్గీత పుస్తకాలతోపాటు పండ్లు పంపిణీ చేశారు. ఈసందర్భంగా విద్యశ్రీ గోవర్ధన్ శారి మాట్లాడుతూ భగవద్గీత పఠనం వలన ఆత్మ జ్ఞానం పెంపొంది జీవన శైలి విధానం మార్పుకు దోహద పడుతుందని ప్రతిఒక్కరు నిత్యం భగవద్గీత పఠనం అలవార్చుకోవాలని అన్నారు. ఈకార్య క్రమంలో మఠం కమిటీ ఉపాధ్యక్షులు రామకృష్ణ కళ్యాణి దేవదత్త దగె సంగ నర్సింహులు కిరణ్ దగే అంబ్రేష్ దగే అర్చకులు రామకృష్ణ మహిళలు తదితరులు పాల్గొన్నారు.



## హెచ్ఐవి/ఎయిడ్స్ వ్యాప్తిని అరికట్టాలి

**హెచ్ఐవి/ఎయిడ్స్ నివారణపై**

**అవగాహన కార్యక్రమాలు విస్తృతపరచాలి**

**కలెక్టర్, జిల్లా మెజిస్ట్రేట్ శ్రీ బదావత్ సంతోష్**






**నాగర్ కర్నూల్, డిసెంబర్ 1(జనంసాక్షి):**

హెచ్ఐవి/ఎయిడ్స్ నివారణపై క్షేత్రస్థాయిలో విస్తృతమైన అవగాహన కార్యక్రమాలు నిర్వహించి, హెచ్ఐవి/ఎయిడ్స్ వ్యాప్తిని అరికట్టాలని ప్రపంచ ఎయిడ్స్ డే సందర్భంగా నాగర్ కర్నూల్ జిల్లా కలెక్టర్, మెజిస్ట్రేట్ బదావత్ సంతోష్ పిలుపునిచ్చారు. తేదీ 1 డిసెంబర్ 2025 సోమవారం నాడు నాగర్ కర్నూల్ జిల్లా కలెక్టరేట్ సమావేశ మందిరంలో మన జిల్లా కలెక్టర్ ఆధ్వర్యంలో ప్రపంచ ఎయిడ్స్ డే అవగాహన కార్యక్రమాన్ని మన జిల్లా కలెక్టర్ జ్యోతి ప్రజ్వలన చేసి ప్రారంభించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ, వైద్య, ఆరోగ్య సిబ్బంది, స్వచ్ఛంద సంస్థలు కలిసి 2030 సంవత్సరం నాటికి నాగర్ కర్నూల్ జిల్లాలో హెచ్ఐవి/ఎయిడ్స్ అంతమందించాలని తెలియజేశారు. ఎయిడ్స్ రోగుల పట్ల వివక్ష చూప కూడదని, హెచ్ఐవి రోగులు క్రమం తప్పకుండా ఏ ఆర్ టి మందులు వాడే విధంగా ఫాలో అప్ చేయాలి అని కలెక్టర్ తెలియజేశారు. జిల్లా వైద్య మరియు శాఖ అధికారి డాక్టర్ కె రవికుమార్ గత సంవత్సరం జాతీయ ఎయిడ్స్ నియంత్రణ కార్యక్రమంలో సాధించిన ప్రగతి ని గురించి కలెక్టర్ కి తెలియజేశారు. తదనంతరం హెచ్ఐవి/ఎయిడ్స్ కార్యక్రమంలో విశిష్ట సేవలు అందించిన జిల్లా మరియు తాలూకా ఆస్పత్రుల సూపరింటెండెంట్, డి సి హెచ్ ఎస్ స్కూల్, గైనకాలజిస్ట్ డాక్టర్లకు, వైద్యాధికారులకు, నర్సింగ్ ఆఫీసర్లకు, స్వచ్ఛంద సంస్థ ప్రతినిధులకు జ్ఞాపికలను మరియు ప్రశంసా పత్రాన్ని అందించారు. అవగాహన కార్యక్రమం తదనంతరం కలెక్టరేట్ ఆవరణలో అవగాహన ర్యాలీని డిఎమ్హెచ్ఓ జెండా ఊపి ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో జిల్లా వైద్య, ఆరోగ్య శాఖ అధికారి డాక్టర్ కె రవికుమార్, జీఎంసీ ప్రిన్సిపల్ డాక్టర్ రమాదేవి, జిజిహెచ్ మెడికల్ సూపరింటెండెంట్ డాక్టర్ ఉషారాణి, డి సి హెచ్ ఎస్ డాక్టర్ రామకృష్ణ, నర్సింగ్ కాలేజ్ ప్రిన్సిపల్ గౌసియా, డిప్యూటీ డిఎంహెచ్వోలు డాక్టర్ తారా సింగ్, డాక్టర్ భీమానాయక్, ప్రోగ్రా ం అధికారులు డాక్టర్ రాజశేఖర్, డాక్టర్ రఫీక్, వైద్యాధికారులు డాక్టర్ శివకుమార్, డాక్టర్ శివ శంకర్, డాక్టర్ సంతోష్ అభిరామ్, దిశ కార్యక్రమ క్లస్టర్ ప్రోగ్రాం మేనేజర్ జ్యోతి, డి డి ఎం సాయి, రవీందర్ రెడ్డి, ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల పర్యవేక్షణ సిబ్బంది, నర్సింగ్ కళాశాల విద్యార్థులు, స్వచ్ఛంద సంస్థ ప్రతినిధులు పాల్గొన్నారు.

## జీవనజ్యోతి బీమా రైతు కుటుంబాలకు ధీమా

**జనం సాక్షి పెబ్బేరు డిసెంబర్ 1**



పెబ్బేరు మండల పరిధిలోని గుమ్మడం తెలంగాణ గ్రామీణ బ్యాంకులో కేవలం 436 రూపాయల ప్రీమియంతో ప్రధానమంత్రి జీవన్ జ్యోతి బీమా యోజన పథకాల కింద, ఇన్సూరెన్స్ చేసిన నలుగురి వ్యక్తుల నామిని లకు బీమా డబ్బులను అందజేశారు. సోమవారం తెలంగాణ గ్రామీణ బ్యాంక్ మేనేజర్ శ్రీనివాస్ ఒక్కొక్కరికి రెండు లక్షల చొప్పున నగదును అందజేశారు. మొత్తం నలుగురి నామినీలకు 8 లక్షల రూపాయలను అందజేశారు. ఈ సందర్భంగా తెలంగాణ గ్రామీణ బ్యాంక్ మేనేజర్ మాట్లాడుతూ, ఈ పథకం రైతు కుటుంబాలకు ధీమా అని అన్నారు. అతి తక్కువ ప్రీమియంతో కేవలం 20 రూపాయలు, 436 రూపాయలతో ఇన్సూరెన్స్ పథకాలను తమ బ్యాంకు శాఖ అందజేస్తుందని ఖాతాదారులు ప్రతి ఒక్కరు స్కీములను ఉపయోగించుకోవాలని మేనేజర్ కోరారు. ఈ కార్యక్రమంలో క్షేత్రాధికారి సందీప్, క్యాషియర్ రమేష్, బ్యాంకు మిత్రలు వరప్రసాద్, సుజాత, మెసెంజర్ జయంత్ పాల్గొన్నారు.



## జీవిత సన్మార్గానికి భవద్గీత దిశా నిర్దేశం

**భక్తిశ్రద్ధలతో గీతా జయంతి**

**పెబ్బేరు డిసెంబర్ 1 (జనం సాక్షి)**

జీవిత సన్మార్గానికి భవద్గీత దేశానిర్దేశమని ఆధ్యాత్మికవేత్త అధ్యాపకులు ఈ.రంగారెడ్డి అన్నారు. గీతా జయంతి సందర్భంగా పెబ్బేరు మున్సిపాలిటీ లోని శ్రీశ్రీశ్రీ వేణు గోపాలస్వామి ఆలయం లో గీతా జయంతి ఉత్సవాలను సోమవారం భక్తిశ్రద్ధలతో జరిపారు. పట్టణ ప్రముఖులు మహిళలు సంత పరిరక్షణ కమిటీ శ్రీ ధర్మ శాస్త్ర అయ్యప్ప స్వామి సేవా శ్రీ షిరిడి సాయి సేవాసమితి, హిందూ జాగృతం సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## నెల పాటు పోలీసు యాక్ట్ అమలు

– జిల్లా ఎస్పీ పరితోష్ పంకజ్

**సంగారెడ్డి, నవంబర్ 01 (జనం సాక్షి)**



శాంతి భద్రతలను దృష్టిలో వుంచుకొని నెల రోజుల పాటు డిసెంబర్ 1వ తేది నుండి 31 వరకు సంగారెడ్డి జిల్లా వ్యాప్తంగా 30, 30(ఎ) పోలీసు యాక్ట్-1861 అమలులో ఉంటుందని జిల్లా ఎస్పీ. పరితోష్ పంకజ్ ఒక ప్రకటనలో తెలియజేశారు. సంగారెడ్డి జిల్లా ప్రజలు, ప్రజా ప్రతినిధులు, వివిధ సంఘాల నాయకులు పోలీసుల ముందస్తు అనుమతి లేనిది ధర్నాలు, రాస్తారోకోలు, నిరసనలు, ర్యాలీలు, పబ్లిక్ మీటింగ్స్, సభలు, సమావేశాలు నిర్వహించ కూడదన్నారు. శాంతి భద్రతలకు భంగం కలిగే విధంగా, ప్రజాధనానికి నష్టం కల్గించ కూడదన్నారు. జిల్లా ప్రజలు, ప్రజా ప్రతినిధులు, వివిధ సంఘాల నాయకులు ఇట్టి విషయంలో పోలీసు వారికి సహకరించవలసిందిగా ఎస్పీ సూచించారు. అనుమతి లేకుండా పై చర్యలకు పాల్పడితే సంబంధిత వ్యక్తులపై చట్టరీత్య కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారు. జిల్లా వ్యాప్తంగా స్థానిక సంస్థలకు సంబంధించి ఎన్నికల కోడ్ అమలులో ఉన్నందున, ఇతర వ్యక్తులను, రాజకీయ పార్టీలను గాని కించపరిచే విధంగా వ్యాఖ్యలు చేసినా, సామాజిక మాధ్యమాలలో పోస్టులు పెటిన చట్ట రిత్య కఠిన చర్యలు తప్పవన్నారు. జిల్లాలో ఎన్నికల ప్రవర్తన నియమావళి కఠినంగా అమలు చేయడం జరుగుతుందని ఎస్పీ అన్నారు.

# సత్తా చాటిన ఆకునూరు విద్యార్థులు




**చేర్యాల (జనంసాక్షి) డిసెంబర్ 01 :** హైదరాబాదులోని కొంపెల్లి మల్టీపర్పస్ ఆడిటోరియంలో "యూనివర్సల్ మార్షల్ ఆర్ట్స్ 369" వారు ఆదివారం నిర్వహించిన జాతీయస్థాయి కరాటే పోటీలలో చేర్యాల మండలం ఆకునూరు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలకు చెందిన పలువురు చిన్నారులు విశేష ప్రతిభా కనబరిచి ఎనిమిది గోల్డ్ మెడల్స్ సాధించారని "జపాన్ కరాటే షో టో ఫెడరేషన్" రాష్ట్ర అధ్యక్షులు సెన్సాయి డాక్టర్ ఎంఎస్ పాషా ఒక ప్రకటనలో తెలియజేశారు.

పార్థసారథి, కడారి అంకిత్, నిశాంత్, అమర కొండ రితిక్, నీల వరుణ్ తేజ, ప్రవీణ్, హరి వర్ధన్ లకు అండర్ 12, 14 విభాగాలలో ప్రథమ స్థానం కైవసం చేసుకుని గోల్డ్ మెడల్స్ సాధించారు. వీరికి సోమవారం నాడు పాఠశాల ప్రధానోపాధ్యాయులు శనిగరం వీరస్వామి, ఇన్చార్జి ప్రధానోపాధ్యాయులు వి. ప్రభాకర్, ఉపాధ్యాయ బృందం, గ్రామ పూర ప్రముఖులు టీవీ నారాయణ, సూరసంపత్, సూర రాజు, అందే నాని బాబు, కొమ్ము రవి, అందే అశోక్, విద్యార్థులను, శిక్షకుడు పాషా ని అభినందించారు.

## రసాయన శాస్త్రంలో పనస మహేష్‌కు పీహెచ్డీ

**పటాన్చేరు డిసెంబర్1(జనంసాక్షి)**



హైదరాబాదులోని గీతం స్కూల్ ఆఫ్ సైన్స్, రసాయన శాస్త్ర విభాగం పరిశోధక విద్యార్థి పనస మహేష్ డాక్టరేట్‌కు అర్హత సాధించారు. 'కార్బాక్సమైడ్, సల్ఫోనామైడ్ ఉత్పన్నాల సంశ్లేషణ, లక్షణం, యాంటీప్రొలిఫెరేటివ్, సైటోటాక్సిక్ కార్యకలాపాల మూల్యాంకనం'పై ఆయన అధ్యయనం చేసి, సిద్ధాంత వ్యాసాన్ని సమర్పించారు. ఈ పరిశోధనకు మార్గదర్శనం వహిస్తున్న గీతం స్కూల్ ఆఫ్ సైన్స్ రసాయన శాస్త్ర విభాగం ప్రొఫెసర్ రాంబాబు గుండ్ల సోమవారం విడుదల చేసిన ప్రకటనలో ఈ విషయాన్ని వెల్లడించారు. డాక్టర్ మహేష్ క్యాన్సర్ పరిశోధనలో అంతర్లీనంగా ఉన్న కీలక సవాళ్లను, ముఖ్యంగా క్యాన్సర్ రకాలలో దాని సంక్లిష్టత, వైవిధ్యాన్ని పరిష్కరించడంపై దృష్టి సారించినట్టు తెలియజేశారు. తేలికపాటి ప్రతిచర్య పరిస్థితులలో వాణిజ్యపరంగా లభించే రసాయనాలను ఉపయోగించి నూతన 1-ఫినైల్ సైక్లోప్రొపేన్ కార్బాక్సమైడ్ ఉత్పన్నాలు, పైరజోల్-4-సల్ఫోనామైడ్ ఉత్పన్నాలను ఉత్పత్తి చేయడానికి లీనియర్ సింథటిక్ వ్యూహాన్ని అభివృద్ధి చేసినట్టు వివరించారు. ఈ సమ్మేళనాలను అధునాతన విశ్లేషణాత్మక పద్ధతులను ఉపయోగించి పూర్తిగా వర్గీకరించారన్నారు. సెల్ టైటర్-గ్లో లుమినిసెంట్ ఎబిలిబిలిటీ అస్సేను ఉపయోగించి యూ937 హ్యూమన్ మైలోయిడ్ లుకేమియా కణాలపై వాటి యాంటీప్రొలిఫెరేటివ్, సైటోటాక్సిక్ కార్యకలాపాల కోసం సంశ్లేషణ ఉత్పన్నాలను మూల్యాంకనం చేసినట్టు తెలిపారు. మైటోమైసిన్-సి సానుకూల నియంత్రణగా పనిచేస్తోందన్నారు. సమ్మేళనాలు విషపూరితం కాకుండా గణనీయమైన యాంటీప్రొలిఫెరేటివ్ కార్యకలాపాలను ఈ ఫలితాలు చూపించాయని, క్యాన్సర్ సంబంధిత అనువర్తనాలలో మరింత అన్వేషణకు వాటి సామర్థ్యాన్ని ప్రదర్శించినట్టు పేర్కొన్నారు. డాక్టర్ మహేష్ సిద్ధాంత వ్యాసం పీహెచ్.డీ. పట్టాకు అర్హత సాధించడం పట్ల గీతం హైదరాబాదు అదనపు ఉపకులపతి ప్రొఫెసర్ డీ.ఎస్.రావు, గీతం రెసిడెంట్ డైరెక్టర్ డీవీవీఎస్ఆర్ వర్మ, స్కూల్ ఆఫ్ సైన్స్ ప్రిన్సిపాల్ డాక్టర్ ఎం.రెజా, రసాయన శాస్త్ర విభాగాధిపతి డాక్టర గౌసియా బేగం, అధిపతులు, అధ్యాపకులు తెలియజేసినట్టు పేర్కొన్నారు.

## 'సిగాచి' బాధితులకు పరిహారం చెల్లించాలి

బాధిత కుటుంబానికి ప్రభుత్వం ఇస్తామన్న నష్టపరిహారం ఇవ్వకుండా ప్రభుత్వం ఇబ్బందులు పెడుతుందని జహీరాబాద్ ఎమ్మెల్యే మాణిక్ రావు అన్నారు. కేంద్ర ప్రభుత్వం నుంచి 2 లక్షల నష్టపరిహారం కూడా ఇంతవరకు అందలేదు , గత ప్రభుత్వంలో పరిహారాలు వెంటనే విడుదల చేసేదని గుర్తు చేశారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ఇస్తామన్న పరిహారాన్ని వెంటనే బాధితులకు ఇవ్వాలని ఎమ్మెల్యేలు చింతా ప్రభాకర్, మాణిక్ రావులు అన్నారు. ఈ కార్యక్రమంలో గడిల శ్రీకాంత్ గౌడ్, మోహిజ్ ఖాన్, బుచ్చిరెడ్డి, ఆర్ వెంకటేశ్వర్లు ,తదితరులు ఉన్నారు.

## మానిటరింగ్ కమిటీ కేంద్రాన్ని తనిఖీ చేసిన ఎన్నికల సాధారణ పరిశీలకులు



**నాగర్ కర్నూల్ జిల్లా బ్యూరో, డిసెంబర్ 1 (జనంసాక్షి):** నాగర్ కర్నూల్ జిల్లా సమీకృత కార్యాలయాల సముదాయంలో జిల్లా పౌర సంబంధాల శాఖ కార్యాలయంలో ఏర్పాటు చేసిన గ్రామ పంచాయతీ ఎన్నికల నేపథ్యంలో ఏర్పాటు చేసిన మీడియా సర్టిఫికేషన్ మానిటరింగ్ సెంటర్ ను (యంసియంసి) జిల్లాకు కేటాయించిన సాధారణ పరిశీలకులు రాజ్యలక్ష్మి వ్యయ పరిశీలకులు భీమ్లా నాయక్ లు సోమవారం సాయంత్రం ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా మీడియా సెంటర్‌ను పరిశీలించి, ఇప్పటి వరకు వివిధ దిన పత్రికల్లో వచ్చిన వార్తలపై ఆరా తీశారు. అన్ని వివరాలు రికార్డులో రాయాలని, స్థానిక మీడియాలో వచ్చే వార్తలపై దృష్టి సారించాలని సూచించారు. అన్ని రికార్డులను ప్రతి రోజూ నమోదు చేయాలని ఆమె సూచించారు. మీడియా సెంటర్ నిర్వహణపై ఆమె సంతృప్తిని వ్యక్తం చేశారు. కార్యక్రమంలో డిపిఓ శ్రీరాములు, నోడల్ అధికారులు సీతారాం నాయక్, భాస్కర్, మీడియా సెంటర్ సిబ్బంది పాల్గొన్నారు.



## నిద్రాణమైన సామర్థ్యాలను తట్టి లేపేదే భగవద్గీత

**చేర్యాల (జనంసాక్షి) డిసెంబరు 01 :** ప్రతి మనిషిలో దాగి యు న్న శక్తి నీ కర్తవ్య బాధ్యతను తెలిపేదే భగవద్గీత అని చేర్యాల పట్టణం లోని ప్రాచీన వేణుగోపాలస్వామి దేవాలయ ప్రధాన అర్చకులు శేషచార్యులు రాజస్వామి లు అన్నారు. సక్రమ జీవన మార్గాన్ని సంస్కార మయ జీవితా నికి బతు కు బాటను చూపేదే భగవద్గీత అని శవాలదగ్గర పెట్టేది కాదని నిత్య పారాయణం అని తనకోసం బతికితే తనువు ఉన్నంత కాలం బతుకుతామని బతికితే లోకమున్నంత కాలం బాటుకు తామని దేవుడు ఎప్పుడూ ధర్మం వైపే ఉంటాడని అందుకే అందరూ ధర్మంగా బతకాలని ధర్మం కోసమే బతకాలని భగవద్గీత చెప్పిందని ఆచార్యులు అన్నారు. ఈ సత్కార్యం గీతాజయంత్ లో సరోజని పద్మ అనురాధ లక్ష్మి రామలక్ష్మి భవాని పుష్ప ప్రమీల రామూర్తి తదితరులు పాల్గొని 18 అధ్యాయాయాలనుపారాయణం చేయగా గీత వైశిష్ట్యాన్ని గడప గడపకు గీతా పుస్తకం ఉండలని రాజు స్వామి ప్రవచించారు. ప్రతి మనిషి నిత్య సంఘర్షణకు సమస్యలకు పరిష్కారం గీత చూపుతుందని రాజు స్వామి అన్నారు.

## ప్రజా ప్రభుత్వంలో రైతులకు ఇబ్బందులు ఉండవు

### చేర్యాల మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు రవి

**చేర్యాల (జనంసాక్షి) డిసెంబర్ 01:** చేర్యాల మండలం ఆకునూరు గ్రామంలో రైతులు వడ్లు తాలు పట్టే మిషన్ లేకపోవడంతో అనేక ఇబ్బందులకు గురవుతున్న విషయం తెలుసుకున్న చేర్యాల మండల అధ్యక్షులు కొమ్ము రవి జనగామ నియోజకవర్గ ఇంచార్జి కొమ్మూరి ప్రతాపరెడ్డి దృష్టికి తీసుకువెళ్లడంతో వెంటనే స్పందించిన కొమ్మూరి ప్రభుత్వ యంత్రాంగం తో మాట్లాడి వెంటనే మిషన్లు తెప్పించి రైతులకు అందుబాటులోకి తేవడంతో రైతులు సంతోషాన్ని వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా కొమ్ము రవి మాట్లాడుతూ గతంలో వడ్లు తాలు పట్టే మిషన్ ప్రైవేటు వ్యక్తులు గంటకు 600 నుంచి 700 రూపాయలు తీసుకునేవారు. రైతులకు అందుబాటులో లేక అనేక ఇబ్బందులు పడుతుండేవారు. ఇకనుండి ఏలాంటి ఇబ్బందులు లేకుండా రైతులందరికీ ఉచితంగా వడ్లు పట్టే మిషన్ అందుబాటులోకి తీసుకురావడం జరిగిందని తెలిపారు. ఈ సందర్భంగా జనగామ నియోజకవర్గ ఇన్చార్జ్ కొమ్మూరి ప్రతాపరెడ్డి కి గ్రామస్తులందరూ కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో రైతులు, గ్రామస్తులు పాల్గొన్నారు.



# దూసుకొస్తున్న 'దిత్వా'.. అధికారుల హైఅలెర్ట్

**వెల్దండ డిసెంబర్ 01 (జనంసాక్షి) :** దిత్వా తుఫాన్ దూసుకొస్తున్న నేపథ్యం లో వాతావరణ శాఖ, జిల్లా కలెక్టర్ జారీ చేసిన సూచనలను ప్రజలు తప్పక పాటించాలని ఎస్సై కురుమూర్తి హెచ్చరించారు. ముఖ్యంగా రైతులు పంట పొలాల్లో ఉన్న ధాన్యం, పరికరాలు, రసాయనాలు, ఎరువులు సురక్షితమైన ప్రదేశాలకు చేర్చాలని, తుఫాన్ సమయంలో పశు వులను బయటకు వదల కూడదని, పశువులను సురక్షిత ప్రాంతాలకు తరలించాలని సూచించారు. చెరువులు, వాగులు, కాల్వల వద్దకు వెళ్ళరాదని ,



వరద ప్రాంతాల ప్రజలు సురక్షిత ప్రాంతాలకు వెళ్ళాలని హెచ్చరించారు. పై సూచనలను ప్రతీ ఒక్కరూ తప్పనిసరిగా పాటించాలని కోరారు. ఎవరికైనా సహాయం అవసరమైతే పోలీసులకు డయల్ 100 ద్వారా తెలియజేయాలని వెల్దండ ఎస్సై కురుమూర్తి తెలిపారు.




## వాట్సాప్ గ్రూపులలో రెచ్చగొట్టే పోస్టులు పెడితే కఠిన చర్యలు

**- ఉర్కొండ ఎస్ఐ కృష్ణ దేవా**

**ఉర్కొండ డిసెంబర్ 1 (జనం సాక్షి)**

స్థానిక సంస్థల ఎన్నికల సందర్భంగా గ్రామాలలోని వాట్సప్ గ్రూపులలో ఎవరినైనా కించపరిచే విధంగా పోస్టులు పెడితే గ్రూపు అడ్మిన్ లపై కఠిన చర్యలు తీసుకుంటామని ఊరుకొండ ఎస్సై కృష్ణదేవ తెలియజేశారు. స్థానిక సంస్థల ఎన్నికల సందర్భంగా గ్రామాలలో ఎన్నికలు సజావుగా నిర్వహించేం దుకు అందరు సహకరించాలని , రెచ్చగొట్టే వ్యాఖ్యలు చేసి గొడవలకు కార ణమైన వాళ్లను కఠినంగా చర్యలు ఉంటాయని ఈ సందర్భంగా తెలియజేశారు.

## మణిపూర్ యూనివర్సిటీ నుండి గౌరవ డాక్టరేట్ పట్టా తీసుకున్న అంబటి వినోద్



**వనపర్తి బ్యూరో డిసెంబర్ 1 జనంసాక్షి**

వనపర్తి జిల్లా కేంద్రానికి చెందిన జాగృతి కాలేజీ యజమాని అంబాటి వినోద్ విద్యారంగంలో రసాయన శాస్త్రంలో విశిష్ట సేవలకు గుర్తింపుగా ఏషియన్ ఇంటర్నేషనల్ యూనివర్సిటీ గ్లోబల్ హ్యూమన్ రైట్స్ ట్రస్ట్ మణిపూర్ నుండి డాక్టరేట్ పట్టా పొందారు. సోమవారం వనపర్తి పట్టణంలోని జాగృతి కాలేజీ యజమాన్యం విద్యార్థుల ఆధ్వర్యంలో ఘనంగా సన్మానించారు. ఈ సన్మాన కార్యక్రమానికి ముఖ్య అతిథిలుగా జిల్లా ఇంటర్మీడియట్ విద్యాశాఖ అధికారి ఎర్ర అంజయ్య, డాక్టర్ నిరంజన్ అయ్యా, డాక్టర్ బండారి శ్రీనివాసులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ విద్య రంగాల్లో గత 25 సంవత్సరాలుగా విద్యావ్యవస్థలో అలుపెరగని పోరాటం చేస్తూ అపజయం ఎరుగని విక్రమార్కుడిలాగా వేల సంఖ్యలో విద్యార్థులకు రసాయనశాస్త్రాన్ని భోదిస్తూ ఎంతో మంది విద్యార్థులను ఇంజనీర్లుగా, డాక్టర్లుగా వివిధ రంగాలలో ప్రభుత్వ ఉద్యోగులుగా తీర్చిదిద్దిన కృషివర్యుడు, వందల సంఖ్యలో నిరుద్యోగులకు ఉపాధి కల్పిస్తున్న గొప్ప మానవతవాదికి ఏషియన్ ఇంటర్నేషనల్ యూనివర్సిటీ గ్లోబల్ హ్యూమన్ రైట్స్ ట్రస్ట్ నుండి డాక్టరేట్ స్వీకరించిన అంబటి వినోద్ కుమార్ అని కొనియాడారు. విద్యా రంగంలో అయినా సేవలకు గుర్తింపుగా యూనివర్సిటీ వారు డాక్టరేట్ పట్టా ప్రధానం చేశారు అని అన్నారు. భవిష్యత్తులో విద్యార్థులు అవార్డులు అందుకని ఉన్నత స్థానంలో ఉండాలి అని సూచించారు. ఈ కార్యక్రమంలో కాలేజీ యజమాన్యం భాగ్యస్వాములు శ్యామ్,సత్యనారాయణ, భాస్కర్, కాలేజీ ఉపాధ్యాయ సిబ్బంది,విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.





## పంచాయతీ ఎన్నికలు సజావుగా నిర్వహించాలి

**- ఎంపీడీవో కృష్ణయ్య**

**ఉర్కొండ డిసెంబరు 01 (జనం సాక్షి)**

స్థానిక సంస్థల ఎన్నికలు సజావుగా కొనసాగేందుకు అంతా సహకరించాలని ఎంపీడీవో కృష్ణయ్య అన్నారు. గ్రామ పంచాయతీ ఎన్నికలు సజావుగా నిర్వహి ంచుటకు స్టేజ్ 2 రిటర్నింగ్ అధికారులు, జోనల్ అధికారులు, పంచాయతీ కార్యదర్శులతో సన్నాహక సమావేశం నిర్వహించడం జరిగింది. ఓటర్లతో, పోలింగ్ సిబ్బంది సున్నితంగా వ్యవహారించాలని, సమస్య రాకుండా చూసుకో వాలని, పోలింగ్ కేంద్రాల్లో అన్ని వసతులు ఏర్పాటు చేయాలని సూచనలు చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో తహసిల్దార్ యూసుఫ్ అలీ , స్థానిక ఎస్సై కృష్ణ దేవ్, పోలింగ్ అధికారులు పాల్గొనడం జరిగింది.

## జిల్లా వ్యాప్తంగా పోలీస్ యాక్ట్ అమలు

**- శాంతిభద్రతల పరిరక్షణే ప్రధాన ధ్యేయం : ఎస్పీ**

**వనపర్తి బ్యూరో, డిసెంబర్ 01జనంసాక్షి**



వనపర్తి జిల్లాలో శాంతి భద్రతలను మరింత బలోపేతం చేయడం, ప్రజా వాతావరణం ప్రశాంతంగా కొనసాగడం, అనవసర గుమికూడింపులు నివారించడం లక్ష్యంగా డిసెంబర్ 1 నుంచి డిసెంబర్ 31 వరకు 30 పోలీస్ యాక్ట్-1861 నిబంధనలు అమల్లో ఉంటాయని జిల్లా ఎస్పీ సునిత రెడ్డి, ఒక ప్రకటనలో తెలిపారు. ఎస్పీ మాట్లాడుతూ..వనపర్తి జిల్లా పరిధిలో ఎవరైనా పోలీసు ఉన్నతాధికారుల ముందస్తు అనుమతి లేకుండా ధర్నాలు, ర్యాలీలు, బహిరంగ సభలు, భారీ స్థాయి సమావేశాలు నిర్వహించడం కఠినంగా నిషేధం. ప్రజా జీవనాన్ని అంతరాయం కలిగించే, శాంతి భద్రతలకు విఘాతం కలిగించే ఏ చర్యకైనా చోటిలేదు" అని స్పష్టం చేశారు. అలాగే "30 పోలీస్ యాక్ట్" ఉల్లంఘనలకు చట్టంలో స్పష్టమైన శిక్షలు ఉన్నా యి. అనుమతి లేకుండా కార్యక్రమాలు చేపట్టిన వారిపై ఎటువంటి మినహా యింపు లేకుండా చర్యలు తీసుకుంటాం. నిబంధనలు ప్రజల భద్రత కోసం పెట్టబడ్డాయి, అందరూ తప్పనిసరిగా పాటించాలి" అని హెచ్చరించారు.ఎస్పీ ప్రజలకు విజ్ఞప్తి చేస్తూ ఏ కార్యక్రమం కావాలన్నా ముందుగానే దరఖాస్తు చేసి అనుమతి పొందండి.ప్రజల సహకారం వల్లనే శాంతిభద్రతలు నిలుస్తాయి. పోలీసుల చర్యలు ప్రజల రక్షణ కోసమేనని ఎస్పీ తెలిపారు.



## వీరన్నపేట అభ్యర్థిగా కొండపాక కనకలక్ష్మి

**చేర్యాల (జనంసాక్షి) డిసెంబర్ 01 :**

వీరన్నపేట గ్రామం కాంగ్రెస్ పార్టీ కంచుకోట, ఎలాంటి గ్రామంలో తెలంగాణ ఉద్యమ సమయంలో కొంత వరకు బిఆర్ఎస్ పార్టీ వైపు మళ్ళిన, స్థానిక ఎన్నికల్లో మాత్రం ఎప్పుడూ బిఆర్ఎస్ నేరుగా గెలిచింది లేదు, దీనికి ప్రధాన కారణం ఇక్కడ కాంగ్రెస్ పార్టీ బలమైన పునాదులు ఉండటమే, వీరన్న పేట గ్రామంలో ప్రస్తుత పంచాయతీ ఎన్నికలలో ఆరుగురు వ్యక్తులు బరిలో దిగేందుకు సిద్ధంగా ఉన్న, స్థానిక కాంగ్రెస్ నాయకులు, గ్రామ సుపరిచితులతో కలిసి సోమవారం చర్చించి మాట్లాడిన తరువాత అందరూ కలిసి కాంగ్రెస్ పార్టీ తరపున కొండపాక కనకలక్ష్మీ సర్పంచ్ అభ్యర్థిగా ప్రకటించారు. ఆరుగురు వ్యక్తులలో కొండపాక కనక లక్ష్మిని ఎన్నుకోవడానికి ప్రధాన కారణం తన భర్త కొండపాక బిక్షపతి గతంలో యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడిగా గ్రామంలో అనేక సేవలు చేసి వార్డు మెంబర్‌గా గెలుపొంది తదనంతరం గత ఎన్నికలలో సర్పంచిగా పోటీ చేసి భారీ మెజార్టీతో గెలుపొంది, ప్రజల కష్టసుఖాలు తోడుగా ఉండి అందరి మనిషిగా పేరు సంపాదించుకున్నారు. కనీసం ఉండడానికి ఇల్లు లేని వ్యక్తి సర్పంచిగా ఐదు సంవత్సరాలు పనిచేసిన, ప్రస్తుతం కూడా సరైన ఇల్లు లేక ఇబ్బందులు పడుతున్న, పార్టీ పెద్దలు గ్రామస్తులు కలిసి తీసుకున్న నిర్ణయానికి కట్టుబడి ఉండి రానున్న పంచాయతీ ఎన్నికలలో కూడా బరిలోకి దిగుతున్నారు. ఈ సందర్భంగా కొండపాక కనకలక్ష్మీ మాట్లాడుతూ.. తనకు మద్దతుగా నిలిచిన గ్రామస్తులకు, కాంగ్రెస్ పార్టీ నాయకులకు, జనగామ నియోజకవర్గ ఇంచార్జి కొమ్మూరి ప్రతాపరెడ్డికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.

# ‘అడ్డంకులను అధికామిద్దమ ఎయిడ్స్ ప్రతిస్పందనను మారుద్దం’



**మహబూబ్ నగర్ బ్యూరో డిసెంబర్ 01 (జనం సాక్షి):** ప్రపంచ ఎయిడ్స్ దినోత్సవం లో బాగంగా సోమవారం జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి కార్యాలయంలో ప్రపంచ ఎయిడ్స్ దినోత్సవం 2025 “అడ్డంకులను అధికామిద్దమ ఎయిడ్స్ ప్రతిస్పందనను మారుద్దం” అను నినాదం తో జరుపుకోవడం జరిగింది. ఇందులో హెచ్ఐవి ఎయిడ్స్ నందు వివిద ప్రభుత్వ ప్రైవేట్ స్వచంద సంస్థలు ప్రతినిదులు, మహబూబ్నగర్ పట్టణం లోని పాలమూర్ యూనివర్సిటీ విద్యార్థిని విద్యార్థులు అధ్యపకులు ఆరోగ్య శాఖ సిబ్బంది పాల్గొవడం జరిగింది. ఈ కార్యక్రమము నకు ముందుగా హెచ్ఐవి ఎయిడ్స్ పై చేపట్టిన కళజాత ప్రదర్శన అందరూ తిలకించడం జరిగింది. తదనంతరం ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధి గా వచ్చిన డి. ఇందిర జిల్లా సీనియర్ సివిల్ జడ్జ్ జిల్లా న్యాయ సేవ సదన్ మహబూబ్నగర్, డా. కె. కృష్ణ జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి, డా. రంగా ఆజ్మీర్ సూపరింటెండెంట్ జి జి హెచ్, డా. మల్లిఖార్జున జిల్లా క్షయ నియంత్రణ అధికారి, డా. శివ కుమార్ సింగ్, డా. గాలన్న, డా. చిన్న ఎన్ ఎస్ ఎస్ అధికారులు పాలమూర్ యూనివర్సిటీ, శ్రీ సుధాకర్ జిల్లా ఎయిడ్స్ నియంత్రణ కార్యక్రమ ప్రోగ్రామ్ మేనేజర్, జిల్లా ఆరోగ్య శాఖ సిబ్బంది పాల్గొన్నారు. వక్తలు జిల్లాలో అమలవుతున్న వివిధ రకాల హెచ్ఐవి ఎయిడ్స్ సంబంధిత సేవల గూర్చి వివరించారు. ముఖ్య అతిధిగా వచ్చిన డి. ఇందిర జిల్లా సీనియర్ సివిల్ జడ్జ్ మాట్లాడుతూ వ్యాధి గ్రస్తులకు అంకిత భావం తో సేవలు అందించాలని ఎటువంటి వివక్ష చూపరాదని తెలిపారు. డా. కె. కృష్ణ, జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి మాట్లాడుతూ ప్రజలలో అవగాహన పెరగడం వల్ల 2.60% గా వున్న హెచ్ఐవి పాసిటివిటీ శాతం ప్రస్తుతం 0.1% శాతం కు రావడం జరిగిందని గర్భిణీ స్త్రీలలో తల్లి నుండి బిడ్డకు హెచ్ఐవి సోకకుండా కాపాడటం ఏ ఆర్ టి మందులు ప్రభావం కూడా హెచ్ఐవి తీవ్రత తగ్గించడం లో ప్రముఖ పాత్ర వుందని అని అన్నారు. డా. రంగా ఆజ్మీర్ సూపరింటెండెంట్ జిజిహెచ్ మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ ఎయిడ్స్‌పై అవగాహన కలిగి ఉండాలని దీనికి పెళ్ళికి ముందు శృంగారం చేయరాదని తెలిపారు. డా. మల్లికార్జున జిల్లా క్షయ నియంత్రణ అధికారి మాట్లాడుతూ హెచ్ఐవి సోకిన వారు కచ్చితం గా టి బి పరీక్ష చేసుకోవాలని తెలిపారు. ఎన్ ఎస్ ఎస్ సిబ్బంది పాలమూర్ యూనివర్సిటీ మాట్లాడుతూ ఎన్ ఎస్ ఎస్ విద్యార్థులు రెడ్ రిబ్బన్ క్లబ్ ద్వారా గ్రామమలలో అవగాహన కల్పిస్తున్నామని తెలిపారు. కార్యక్రమంలో పాల్గొన్నా వివిధ స్వచంద సంస్థలు ప్రతినిదులు సిబ్బంది హెచ్ఐవి నియంత్రణలో పాత్రలను సభికులకు వివరించడం జరిగింది. అంతకు ముందు సుధాకర్ జిల్లా ఎయిడ్స్ నియంత్రణ కార్యక్రమ అధికారి మాట్లాడుతూ జిల్లాలో జరుగుతున్న పలు హెచ్ఐవి నియంత్రణ కార్యక్రమాలను వివరించడం తో పాటు 1097 టోల్ ఫ్రీ నెంబరుకు కాల్ చేసి హెచ్ఐవి గూర్చి మరింత సమాచారం తెలుసుకోవాలన్నారు. అంతేకాకుండా 2030 నాటికి హెచ్ఐవి ఎయిడ్స్ రహిత జిల్లాగా తీర్చి దిద్దుతామని తెలిపారు. చివరిగా ప్రపంచ ఎయిడ్స్ దినోత్సవం సందర్భం గా హెచ్ఐవి ఎయిడ్స్ పై వివిధ విభాగాలలో సేవలందిస్తున్న సిబ్బంది కి మొమెంటో, ప్రశంస పత్రాలు ఇవ్వడం జరిగింది. కార్యక్రమం లో చివరగా హెచ్ఐవి నివారణ కొరకు ప్రతి ఒక్కరి చేత ప్రతిజ్ఞ చేయించారు.




# నూతన మొబైల్ షాప్‌ను ప్రారంభించిన కాంగ్రెస్ నాయకులు

**వీపనగండ్ల,డిసెంబర్ 1 (జనం సాక్షి)**

వీపనగండ్ల మండల కేంద్రంలో నూతన బస్టాండ్ ఆవరణలో గోల్డెన్ మొబైల్ షాప్ ను కాంగ్రెస్ మండల అధ్యక్షుడు గోదల బీరయ్య యాదవ్, కాంగ్రెస్ సీనియర్ నాయకులు ఎస్. రవీందర్ రెడ్డి, గోపి, కావలి మహేష్, సంఘం వెంకటయ్య తదితరులు రిబ్బన్ కట్ చేసి ప్రారంభించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ యువత చెడు అలవాట్లకు బానిస కాకుండా, స్వయం ఉపాధితో ప్రణాళిక ప్రకారంగా తల్లిదండ్రుల పైన ఆధారపడకుండా స్వయంగా పనిచేసుకోవాలని అన్నారు. ప్రస్తుత కాలంలో టెక్నాలజీని యువత ఎంతో ఉపయోగించుకుంటుందని అన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ ప్రజలు, చరవాణి షాప్ నిర్వాహకుడు కుటుంబ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# గోశాలకు గ్రాసమును దానం చేసిన జిల్లాల్ పూర్ రైతు



**నారాయణపేట డిసెంబర్1(జనం సాక్షి):**

శక్తి పీఠం - శ్రీ సంత్ మఠ మూల మహా సంస్థానం ఆధ్వర్యములో నారాయణపేట జిల్లా కేంద్రములో నిర్వహింప బడుతున్న శక్తి పీఠం సురభి గోశాలకు నారాయణపేట మండలం జిల్లాల్ పూర్ గ్రామానికి చెందిన రైతు వసంత్ రెడ్డి 2ట్రాక్టర్ల వారు గడ్డిని దానంగా సమర్పించారు. శక్తి పీఠం చేస్తున్న గోసేవలో తాము భాగస్వా ములైనందుకు శక్తి పీఠం తరపున ,శక్తి పీఠం సురభి గోశాల తరపున బసంత్ రెడ్డికి వారి సమస్త కుటుంబ సభ్యులకు ప్రత్యేక కృతజ్ఞతలు శక్తి పీఠం అధిపతి శాంతానంధ్ తెలిపారు. శక్తి పీఠం సురభి గోశాలకు వరిగడ్డి, సొప్ప, పచ్చిగడ్డి, తదితర వస్తురూపంలో దాతలు దానం సమర్పించుకోవచ్చునీ తెలిపారు. పూర్వికుల, పెద్దల దినవారాల సందర్భంగా ,వారి జ్ఞాపకార్థం కూడా గోశాలకు దానము సమర్పించు కోవడం జరుగుతుందనీ లో తెలిపారు.గౌరక్షణకు ముందుకు వస్తే ముక్తి అభిస్తుందని అన్నారు.

# సర్పంచ్ అభ్యర్థిగా నేత్రావతి నామినేషన్

**మల్దకల్ డిసెంబరు 1 (జనంసాక్షి)**



మల్దకల్ మండలం తాటికుంట గ్రామానికి చెందిన దుబ్బోని బావి ఆంజనే యులు సతీమణి నేత్రావతి సర్పంచ్ అభ్యర్థితో పాటు ఐదు మంది వార్డు సభ్యులకు నామినేషన్ దాఖలు వేశారు. ఈ సందర్భంగా సర్పంచ్ అభ్యర్థి నేత్రావతి మాట్లాడుతూ రామచంద్రారెడ్డి ఆశీస్సులతో తాటికుంట గ్రామ ప్రజల ఆశీర్వాదంతో అందరినీ కలుపుకొని నా గెలుపుకై అహర్నిశలు కృషి చేస్తానని అన్నారు. తాటికుంట గ్రామంనుండి సర్పంచ్ గా గెలుపొంది రామ చంద్రారెడ్డికి బహుమతిగా ఇస్తామని తెలిపారు. అంతేకాకుండా రామ చంద్రారెడ్డి సహకారంతో గ్రామాభివృద్ధికి కృషి చేస్తానని అన్నారు. అందుకు తాటికుంట గ్రామ ప్రజలు ఆశీర్వదించగలరని కోరారు. 2023 అసెంబ్లీ ఎన్నికల్లో గద్వాల ఎమ్మెల్యే బండ్ల కృష్ణమోహన్ రెడ్డికి మా గ్రామ ప్రజలు రామచంద్రారెడ్డి సహకారంతోఅత్యధిక మెజార్టీ తెప్పించి గద్వాల ఎమ్మెల్యేగా బండ్ల కృష్ణమోహన్ రెడ్డి కి బహుమతిగా ఇవ్వడం జరిగింది. అదేవిధంగా మంగళవారంతాటికుంట గ్రామంలో సర్పంచ్ అభ్యర్థి నేత్రావతి కలిసి తన మద్దతు ఇవ్వాలని కోరగా ఆయన సమర్థించిరాంచంద్రారెడ్డి ఆధ్వర్యంలో తన మద్దతుదారులు ఐదువార్డులకు నామినేషన్ల వెయ్యడానికిగ్రామ ప్రజలు గ్రామస్తులు,మహిళలు భారీ ఎత్తున పాల్గొనాలని కోరారు.



# ట్యాంక్ బండ్‌పై పోలీస్ కిష్టయ్య విగ్రహాన్ని ఏర్పాటు చేయాలి

**మహబూబ్ నగర్ టౌన్ డిసెంబర్ 01 (జనం సాక్షి):** పోలీస్ కిష్టయ్య మలీ దశ తెలంగాణ ఉద్యమ తొలి అమరుడు పోలీస్ కిష్టయ్య విగ్రహాన్ని ట్యాంక్ బండ్ పై ఏర్పాటు చేయాలని తెలంగాణ ముదిరాజ్ మహాసభ మహబూబ్నగర్ జిల్లా అధ్యక్షుడు మెట్టుకాడి ప్రభాకర్ డిమాండ్ చేశారు. పోలీస్ కిష్టయ్య వర్ధంతి సందర్భంగా మ హబూబ్నగర్ జిల్లా కేంద్రంలోని తెలంగాణ చౌరస్తాలో ఆయనకు చిత్రపటానికి ఘనంగా నివా ళులర్పించి వాల్ పోస్టర్ వాల్ పోస్టర్ను ఆవిష్కరి ంచారు. తెలంగాణ మలిదశ ఉద్యమంలో తన ఆత్మ బలిదానంతో తెలంగాణ ఉద్యమానికి ఊపిరి లూదిన వారిలో పోలీస్ కృష్ణయ్య ఆధ్వర్యంలో ఆయన కీర్తించారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నేతలు టిఆర్ఎస్ నేతలు ప్రజాసంఘాల నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# జిల్లాలో కొనసాగుతున్న రెండవ దశ ఎన్నికల నామినేషన్ల ప్రక్రియ

## నామినేషన్ల స్వీకరణ ప్రక్రియను పరిశీలించిన కలెక్టర్



నాగర్ కర్నూల్ జిల్లా బ్యూరో, డిసెంబర్ 1(జనంసాక్షి):
నాగర్ కర్నూల్ జిల్లాలో జిల్లాలోని 7 మండలాల్లో రెండో దశ గ్రామ పంచాయతీ ఎన్నికల నామినేషన్ల ప్రక్రియ కొనసాగుతుంది. సోమవారం ఉదయం రెండో దశ గ్రామపంచాయతీ ఎన్నికల్లో నామినేషన్ల రెండో రోజైనా భాగంగా నాగర్ కర్నూల్ మండలాలోని పెద్ద ముద్దునూరు క్లస్టర్ పరిధిలోని పెద్ద ముద్దునూరు గ్రామపంచాయతీ కార్యాలయంలో పెద్ద ముద్దునూరు, చందుబట్ల, గన్యాగుల గ్రామాల పరిధిలోని సర్పంచులు వార్డు సభ్యుల నామినేషన్ల స్వీకరణ ప్రక్రియను జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్ గ్రామపంచాయతీ ఏర్పాటు చేసిన నామినేషన్ స్వీకరణ కేంద్రాలను సందర్శించారు.జిల్లా కలెక్టర్ బదవత్ సంతోష్ మాట్లాడుతూ జిల్లాలో గ్రామపంచాయతీ ఎన్నికల నామినేషన్ స్వీకరణ ప్రక్రియ ఎలాంటి పొరపాట్లకు తావు లేకుండా, సజావుగా నిర్వహించాలని రిటర్నింగ్ అధికారులకు ఆదేశించారు.నామినేషన్ స్వీకరణ కేంద్రాల్లో ఓటర్ జాబితాను ప్రదర్శించాలని సూచించారు.



నామినేషన్ స్వీకరణ కేంద్రాల్లోకి ముగ్గురి కంటే ఎక్కువ అనుమతించవద్దని జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్ ఆదేశించారు.అన్ని నామినేషన్ స్వీకరణ కేంద్రాల్లో ఫారం 1 ప్రచురణ చేశారా లేదా అని కలెక్టర్ తనిఖీ చేశారు. ప్రతిరోజు నామినేషన్లను స్వీకరించిన అనంతరం సాయంత్రం టీ పోల్ యాప్ లో అప్డేట్ చేయాలని సూచించారు. నామినేషన్ దాఖలు చేసే అభ్యర్థితో పాటు ఒక ప్రపోజర్, మరొకరు లేదా ఇద్దరు మాత్రమే రిటర్నింగ్ అధికారి గదిలోకి అనుమతించాలని సూచించారు.జిల్లా కలెక్టర్ వెంట తహసీల్దార్, ఇతర అధికారులు తదితరులు ఉన్నారు.



## మృతురాలి కుటుంబానికి ఆర్థికసాయం

**నాగర్ కర్నూల్, డిసెంబర్ 1 (జనంసాక్షి):** బిజినేపల్లి తాండాకు చెందిన ఆమ్ గోతు శాంతి28 అనే మహిళ అనారోగ్యంతో ఆదివారం అర్ధరాత్రి మృతి చెందింది మృతురాలి కుటుంబాన్ని సోమవారం జర్నలిస్టు లలిత సుదర్శన్ పరామర్శించి 5000 రూపాయల ఆర్థిక సహాయం అందజేశారు. వారి వెంట ఉమేష్ నాయక్, రాజు నాయక్, రాముడు నాయక్, పాండు నాయక్, మేఘ్య నాయక్, కృష్ణయ్య, బాబు, అంజి, చిరంజీవి, మోహన్ మేస్త్రి తదితరులు ఉన్నారు.

## సరిహద్దు చెక్ పోస్టుల వద్ద విస్తృత తనిఖీలు



**కృష్ణ, డిసెంబర్ 1 (జనం సాక్షి):** మండలం పరిధిలోని బార్డర్ చెక్ పోస్ట్ దగ్గర, ఎన్నికల కోడ్, సందర్భంగా వాహనాలను సోమవారం పోలీసులు విస్తృతంగా తనిఖీలు నిర్వహించారు. ఎన్నికల కోడ్ అమల్లోకి వచ్చిందని అందువల్ల రూపాయలు 50 వేలకు మించకుండా తమ వెంట తీసుకువెళ్ళరాదని. అలాగే రూ.50 వేలకు మించి డబ్బులు, నగదులు, వంటి విలువైన వస్తువులు, ఉంటే వాటికి సంబంధించిన పత్రాలు తప్పనిసరిగా పెట్టుకోవాలని అందుకు సంబంధించి పత్రాల లేని చోట వాటిని సీజ్ చేయడం జరుగుతుందన్నారు. అదేవిధంగా వస్తువులకు, సంబంధించి సరైన పత్రాలు చూపించిన తర్వాత తిరిగి ఇవ్వడం జరుగుతుందన్నారు. ఎన్నికల సంఘం విధించిన నియమా నిబంధనాలను తూచ తప్పకుండా పాటిస్తూవారికి అనుగుణంగా నడుచుకోవాలని పోలీసులు అన్నారు. ఈ తనిఖీల్లో ఏఈ వెంకట్ ప్రకాష్, జూనియర్ అసిస్టెంట్ ప్రమోద్, కానిస్టేబుల్ బద్రీనాయక్ పాల్గొన్నారు.

## నామినేషన్ సెంటర్‌ని పరిశీలించిన అడిషనల్ ఎస్పీ వెంకటేశ్వర్లు




**నాగర్ కర్నూల్, డిసెంబర్ 1 (జనంసాక్షి):** తెలంగాణ రాష్ట్రంలో గ్రామ పంచాయతీ ఎన్నికల సందర్భంగా రెండవ విడత నామినేషన్ జరుగుతున్నది. కావున నాగర్ కర్నూల్ జిల్లా పెద్ద ముద్దునూరు గ్రామాన్ని, నామినేషన్ సెంటర్‌ని పరిశీలించిన అడిషనల్ ఎస్పీ ఎన్ వెంకటే శ్వర్లు, బందోబస్తులో ఉన్న పోలీస్ ఆఫీసర్స్‌కి, అక్కడ ఉన్న సిబ్బందికి నామినేషన్‌కి వచ్చేవాళ్ళకి ఎలాంటి ఇబ్బంది లేకుండా ప్రశాంత వాతావరణంలో నామినేషన్ వేసే విధంగా చూడాలని సూచనలు చేశారు.



## పకడ్బందీగా ఎన్నికల నిర్వహణ

**రాష్ట్ర ఎన్నికల సంఘం కమిషనర్ రాణి కుముదిని**






**గద్వాల నడిగడ్డ, డిసెంబర్ 1 (జనం సాక్షి)** 2వ విడత గ్రామ పంచాయతీ ఎన్నికల నిర్వహణ పకడ్బందీగా నిర్వహించాలని రాష్ట్ర ఎన్నికల సంఘం కమిషనర్ రాణి కుముదిని అన్నారు. సోమవారం హైదరాబాదు నుండి ఉమ్మడి మహబూబ్ నగర్, రంగారెడ్డి జిల్లాల జిల్లా కలెక్టర్లు,ఎన్నికల పరిశీలకులు, పోలీస్ అధికారులతో ఎన్నికల నిర్వహణపై వీడియో సమావేశం నిర్వహించారు.

ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ రెండవ విడత నామినేషన్ల స్వీకరణ,వచ్చిన నామినేషన్ల పరిశీలన ప్రక్రియ పకడ్బందీగా నిర్వహించాలని, తప్పిదాలకు తావు లేకుండా జాగ్రత్త వహించాలని సూచించారు. ఈ సందర్భంగా జిల్లాలో ఎన్నికల నిర్వహణకు సంబంధించిన ఎన్నికల సిబ్బంది కేటాయింపు, పోస్టల్ బ్యాలెట్ బ్యాలెట్ బాక్సులు, శాంతిభద్రతలు తదితర అంశాలపై సమీక్షించారు.

ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ బి.యం. సంతోష్ మాట్లాడుతూ జిల్లాలో మొదటి విడత నామినేషన్ల ప్రక్రియ విజయవంతంగా నిర్వహించడం జరిగిందని,నామినేషన్ల పరిశీలన కూడా నిర్వహించడం జరిగిందన్నారు. ఎన్నికలను ప్రజాస్వామ్యబద్ధంగా నిర్వహించేందుకు జిల్లా స్థాయి మండల స్థాయిలలో అధికారులతో కమిటీలు ఏర్పాటు చేసి పర్యవేక్షించడం జరుగుతుందన్నారు. వచ్చిన ఫిర్యాదులను ఎప్పటికప్పుడు పరిశీలించి పరిష్కరించడం జరుగుతుందన్నారు. ఎన్నికల నిర్వహణకు రాండమైజేషన్ ద్వారా ఎన్నికల సిబ్బందిని, అవసరమైన బ్యాలెట్ బాక్సులను కేటాయించడం జరిగిందని అదేవిధంగా ఎన్నికల విధులు నిర్వహిస్తున్న సిబ్బందికి పోస్టల్ బ్యాలెట్ సదుపాయం కూడా సమకూరుస్తున్నట్లు తెలియజేశారు. పోలింగ్ కేంద్రాల వద్ద వెబ్ కాస్టింగ్ నిర్వహించనున్నట్లు తెలిపారు. స్వేచ్ఛాయుత వాతావరణంలో నిష్పక్షపాతంగా ఎన్నికల నిర్వహణకు అన్ని ఏర్పాట్లు చేయడం జరుగుతుందని కలెక్టర్ తెలియజేశారు.

ఈ సమావేశంలో ఎన్నికల సాధారణ పరిశీలకులు గంగాధర్, అడిషనల్ ఎస్పీ శంకర్, డిపిఓ శ్రీకాంత్,డిప్యూటీ సీఈఓ నాగేంద్రం తదితరులు పాల్గొన్నారు.

## ఎయిడ్స్‌పై అవగాహన ఉండాలి

**జూనియర్ సివిల్ జడ్జి సాయి మనోజ్**




**నారాయణపేట జిల్లా ప్రతినిధి డిసెంబర్ 1(జనం సాక్షి):** ఎయిడ్స్ వ్యాధి పట్ల అందరూ అవగాహన కలిగి ఉండాలని నారాయణపేట జూనియర్ సివిల్ జడ్జి సాయి మనోజ్ అన్నారు. జిల్లా న్యాయ సేవాధికార సంస్థ ప్రధాన న్యాయమూర్తి ఆదేశాల మేరకు లీగల్ సర్వీసెస్ ఆథారిటీ ఆధ్వర్యంలో ప్రపంచ ఎయిడ్స్ దినోత్సవం డిస్ట్రిక్ట్ మెడికల్ హెల్త్ ఆఫీస్ సింగారం చౌరస్తా లో అవగాహన కార్యక్రమం నిర్వహించారు.ఈ కార్యక్రమంలో న్యాయమూర్తి మాట్లాడుతూ. ఎచ్.ఐ.వి. అనేది ఒక తీవ్రమైన వ్యాధి, కానీ దాని గురించి అవగా హన కలిగి ఉండటం, నివారణ చర్యలు తీసుకోవడం ద్వారా మనం ఈ వ్యాధిని అరికట్టవచ్చు నని అన్నారు. ప్రజలకు అవగాహన కల్పించడం దానిని సామాజిక సమస్యగా చూడకుండా, ఆరోగ్య సమస్యగా పరిగణించాల్సిన ఆవశ్యకత ఉందన్నారు సంభోగాల వల్ల, ముఖ్యంగా ఒకరికంటే ఎక్కువ మందితో సంభోగంలో పాల్గొనడం వల్ల, రక్త మార్పిడి వల్ల, తల్లి నుండి బిడ్డకు, కలుషిత సిరంజిల వల్ల, ఎయిడ్స్ అనే వ్యాధి సంక్రమిస్తుందన్నారు. ప్రపంచ ఆరోగ్య సంస్థ మొదటి సారిగా 1988లో ఎయిడ్స్ దినోత్సవం నిర్వహించాలని నిర్ణయించింది. ప్రతి సంవత్సరం డిసెంబర్ 1వ తేదీన నిర్వహిస్తారన్నారు. ఎయిడ్స్ వ్యాధి పట్ల అవగాహన పెంచడం, ఎయిడ్స్ వ్యాధితో మరణించినవారిని స్మరించుకోవడం, ఎయిడ్స్ వ్యాధి కారక హెచ్ ఐ.వీ.కి వ్యతిరేకంగా పోరాడడం కోసం ఈరోజును జరుపుతారని తెలిపారు. పూర్తి వివరాలు చికిత్స కోసం 15100 టోల్ ఫ్రీ నీ ఉపయోగించుకోవాలని తెలిపారు. అసిస్టెంట్ పబ్లిక్ ప్రాసిక్యూటర్ సురేష్, లీగల్ ఎయిడ్ కౌన్సెల్స్ లక్ష్మిపతి గౌడ్, డాక్టర్ కే.జయచంద్ర మోహన్ డాక్టర్.ఆర్.సత్య ప్రకాష్ రెడ్డి ఆశ వర్కర్స్ పారాలీగల్ వాలంటీర్లు, పాల్గొన్నారు.



## ఎస్.ఎస్.టి.చెక్ పోస్టు తనిఖీ

**బాలానగర్ మండలం డిసెంబర్ 01 (జనం సాక్షి):** బాలానగర్ మండలంలో ఏర్పాటు చేసిన స్టాటిక్ సర్వేలెన్స్ టీం చెక్ పోస్ట్‌ను గ్రామ పంచాయతీ ఎన్నికల సాధారణ పరిశీలకురాలు శ్రీమతి కాత్యాయని దేవి సోమవారం తనిఖీ చేశారు. చెక్ పోస్ట్‌లో ఎస్.ఎస్.టి బృందం అప్రమత్తంగా ఉంటూ వాహనాలు తనిఖీ చేయాలని సూచించారు.

## రాష్ట్రస్థాయి ఇన్స్పైర్ అవార్డు మానక్ సైన్స్ ఎగ్జిబిషన్‌కు జడ్పీహెచ్ఎస్ విద్యార్థి

**శ్రీరంగాపూర్ డిసెంబర్ 1 జనం సాక్షి :** శ్రీరంగాపూర్ జెడ్ పి హెచ్ ఎస్ పాఠశాల చదువుతున్న కుమారి నగ్మా తెసిన్ బేగం జిల్లాస్థాయి ఇన్స్పైర్ అవార్డు మానక్ సైన్స్ ఎగ్జిబిషన్ నందు ప్రథమ బహుమతి పొంది రాష్ట్రస్థాయి ఇన్స్పైర్ అవార్డు సైన్స్ ఎగ్జిబిషన్లో పాల్గొనడానికి సెలెక్ట్ అయినందున పాఠశాల అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీ చైర్మన్ విజయమ్మ ,ప్రధానోపాధ్యాయురాలు ఈ ,జ్యోతి, ఉపాధ్యాయుల తల్లిదండ్రులు గ్రామస్తులు రాష్ట్రస్థాయి అవార్డు గెలుపొంది పాఠశాల యొక్క పేరు ప్రతిష్టలు తీసుక రావాలని కోరారు. విద్యార్థి రాష్ట్రస్థాయి ఎంపికైన సందర్భంగా ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు విద్యార్థులు అభినందనలు తెలియజేశారు.





- గద్వాల ఎస్పీ శ్రీనివాసరావు

# షీ టీవమ్‌కు చెప్పండి.. సేఫ్‌గా ఉండండి

**గద్వాల నడిగడ్డ,డిసెంబర్ 1(జనం సాక్షి)**
జోగులాంబ గద్వాల జిల్లా వ్యాప్తంగా మహిళలు, బాలికల రక్షణ కోసం ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన షీ టీమ్ అప్రమత్తంగా పనిచేస్తూ, బాధితులకు తక్షణ స్పందన అందిస్తూ, వేధింపులకు పాల్పడుతున్న ఆకతాయిలపై కఠిన చర్యలు తీసుకుంటోందని జిల్లా ఎస్పీ టి. శ్రీనివాసరావు తెలిపారు. జిల్లాలో పాఠశాలలు,కళాశాలలు,బస్ స్టాండ్లు, మార్కెట్లు,పబ్లిక్ ప్రదేశాల్లో షీ టీమ్ అప్రమత్త పర్యవేక్షణ కొనసాగిస్తూ, మహిళలు ఎలాంటి వేధింపులకు గురైనా తక్షణం 8712670312 నంబర్‌కు కాల్ చేయాలని ఎస్పీ సూచించారు. గత నెలలో షీ టీమ్ కార్యకలాపాలు జిల్లా వ్యాప్తంగా నవంబర్ నెలలో షీ టీమ్ చేపట్టిన పనితీరు వివరాలను ఎస్పీ వెల్లడించారు .18 అవగాహన కార్యక్రమాలతో యువతులు, స్కూల్,కాలేజ్ విద్యార్థినులు,చట్టాలు, భద్రత,సైబర్ నేరాలు, సోషల్ మీడియాల పై అవగాహన,సెల్ఫ్ డిఫెన్స్, టీ సేఫ్,డయల్ 100 వంటి అంశాలపై చైతన్యం కల్పించారు. 93 హాట్‌స్పాట్ తనిఖీలు రద్దీ ప్రదేశాలు, విద్యాసంస్థలు, పబ్లిక్ ఏరియాల్లో విస్తృత పర్యవేక్షణ చేపట్టడం జరిగింది. 08 పిటిషన్లు స్వీకరణ సమస్యలు,ఫిర్యాదులు నమోదు చేసి తక్షణ స్పందించారు.8 ఈ-పెట్టీ కేసులు నమోదు వేధింపులకు పాల్పడిన వారిపై చట్టపరమైన చర్యలు తీసుకోవడమైనది. 8 రెడ్ హ్యాండెడ్ సంఘటన స్థలంలోనే పట్టుకుని చట్టపరంగా చర్యలు తీసుకోవడమైనది. 8 కౌన్సిలింగ్‌లు నిందితులకు కుటుంబ సభ్యుల సమక్షంలో కౌన్సిలింగ్ నిర్వహించారని జిల్లా ఎస్పీ తెలిపారు. మహిళలు,బాలికలను వేధిస్తున్న ఎవరైనా వ్యక్తులపై కఠినమైన చర్యలు తీసుకోవడంలో ఎలాంటి రాజీ ఉండదని జిల్లా ఎస్పీ హెచ్చరించారు. భద్ర వాతావరణం కల్పించడం కోసం షీ టీమ్ నిరంతరం అప్రమత్తంగా ఉంటుందని పేర్కొన్నారు. ఎప్పుడు సహాయం కావాలన్నా షీ టీమ్ మీతోనే ఉంది.షీ టీమ్ హెల్ప్‌లైన్ 8712670312 ఆపదలో ఉన్న మహిళలు నిర్భయంగా కాల్ చేయాలని విజ్ఞప్తి చేశారు.

# జర్నలిస్టుల సమస్యలపై ప్రభుత్వ నిర్లక్ష్యం

**3న హైదరాబాదులో మహాధర్నా**
**పెద్ద ఎత్తున తరలి రావలసిందిగా పిలుపు**
**టీయూడబ్ల్యూజే జిల్లా అధ్యక్షుడు బండారు యాదగిరి**



**సంగారెడ్డి టౌన్ డిసెంబర్ 01 (జనం సాక్షి)**
రాష్ట్ర ప్రభుత్వం జర్నలిస్టులకు రెగ్యులర్‌గా ఇవ్వాల్సిన అక్రెడిటేషన్లు ఇవ్వకుండా కాలయాపన చేస్తుందని తెలంగాణ స్టేట్ యూనియన్ ఆఫ్ వర్కింగ్ జర్నలిస్టు (టి యు డబ్ల్యూ జే ఐజేయు) రాష్ట్ర ఉపాధ్యక్షుడు ఎంఏకే ఫైసల్, సంగారెడ్డి జిల్లా శాఖ అధ్యక్షుడు బండారు యాదగిరి, జిల్లా ప్రధాన కార్యదర్శి విష్ణు ప్రసాద్, ఎలక్ట్రానిక్ మీడియా జిల్లా అధ్యక్షుడు అనిల్ ప్రధాన కార్యదర్శి ఆసిఫ్ ఆరోపించారు. హెల్త్ కార్డులకు దిక్కులేద ని, ఇక ఇళ్ల స్థలాలు అందని ద్రాక్షలా ఉన్నాయన్నారు. జర్నలిస్టుల సమస్యలు పరిష్కరించాలని యూనియన్ రాష్ట్ర అధ్యక్షుడు విరాహత్ అలీ ,ప్రధాన కార్యదర్శి రామ్ నారాయణ ఆధ్వర్యంలో ప్రతినిధి బృందం మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి ని అనేక సార్లు కలిసి చర్చించిం దన్నారు. అంతేకాకుండా అనేకసార్లు వినతి పత్రాలను ఇచ్చిందన్నారు. కానీ ,గత 20 నెలలుగా అక్రెడిటేషన్స్ ఇవ్వకుండా కాలయాపన చేస్తున్నారని బండారు యాదగిరి ఆరోపించారు. ఇప్పటికి కూడా పాత అక్రెడిటేషన్ కార్డులను పలు దఫాలుగా రెన్యూవల్ చేస్తున్నారే తప్ప, కొత్త కార్డులు ఇవ్వడం లేదని అన్నారు. ఇదేమని అడిగితే, ఇదిగో ,అదిగో అంటూ వాయిదాలు వేస్తున్నారని విమర్శించారు. అక్రిడేషన్ల జారీ ప్రక్రియ కార్యరూపం దాల్చటం లేదని యాదగిరి పేర్కొన్నారు.అందువల్ల ప్రభుత్వ సాచివేత ధోరణికి నిరసనగా డిసెంబర్ 3న, ఉదయం 10 గంటలకు మాసాబ్ ట్యాంక్ లోని రాష్ట్ర సమాచార శాఖ కమిషనర్ కార్యాలయం వద్ద మహా ధర్నాకు రాష్ట్ర నాయకత్వం పిలుపునిచ్చిందని తెలిపారు. మన ధర్మాగ్రహాన్ని ప్రభుత్వానికి తెలియజేయడమే ఉద్దేశం అన్నారు.

## విదేశాల్లో విద్యను అభ్యసించేందుకు శిక్షణ

**- గద్వాల బీసీ స్టడీ సర్కిల్ డైరెక్టర్ రాములు**

**గద్వాల నడిగడ్డ,డిసెంబర్ 1 (జనం సాక్షి)**
విదేశాల్లో ప్రముఖ విశ్వవిద్యాలయాలలో ఉన్నత విద్యను అభ్యసించాలనుకునే, అంతర్జాతీయ స్కాలర్షిప్ పొందేందుకు అర్హులైన జిల్లాకు చెందిన బీసీ, ఇతర వర్గాల విద్యార్థులకు ఆంగ్లం, ఐఈఎల్టిఎస్ కోర్సులో ఉచిత శిక్షణ కార్యక్రమాలు నిర్వహించేందుకు దరఖాస్తులు ఆహ్వాని స్తున్నట్లు గద్వాల బీసీ స్టడీ సర్కిల్ డైరెక్టర్ రాములు ఒక ప్రకటనలో తెలిపారు. డిగ్రీ పూర్తయిన విద్యార్థులు ఈనెల 21 లోగా బీసీ స్టడీ సర్కిల్ వెబ్సైట్లో ఆన్లైన్లో దరఖాస్తు చేయవలసి ఉంటుందన్నారు. బీసీ విద్యార్థులకు మొదటి ప్రాధాన్యత ఉంటుంద న్నారు. మరిన్ని వివరాలకు www.tgbcstudycircle.cgg.gov.in వెబ్సైట్లో చూడవచ్చని, 9985434 941 ఫోన్ నెంబర్ లో సంప్రదించవచ్చని ఆయన పేర్కొన్నారు.

## ఇమాంపూర్ సర్పంచ్ అభ్యర్థిగా బక్క స్వరూప నవీన్ గౌడ్ నామినేషన్



**తూప్రాన్, డిసెంబర్, 1(జనం సాక్షి)**
తూప్రాన్ మండలం ఇమాంపూర్ గ్రామ పంచాయతీ ఎన్నికల సమరంలో సర్పంచ్ స్థానం బిసి మహిళాకు కేటాయించగా సోమవారం ఇమాంపూర్ సర్పంచ్ అభ్యర్థిగా శ్రీమతి బక్క స్వరూప నవీన్ గౌడ్ భారీ ఊరేగింపుతో మండల కార్యాలయం వరకు చేరుకొని ఇద్దరు వ్యక్తులు బలపరచగా బక్క స్వరూప నవీన్ గౌడ్ ఎన్నికల రిటర్నింగ్ అధికారికి నామినేషన్ పత్రాలు దాఖలు చేశారు.

ఈ సందర్భంగా బక్క స్వరూప నవీన్ గౌడ్ మాట్లాడుతూ తాను సర్పంచ్ కాక ముందే గ్రామ ప్రజల అవసరాల కోసం త్రాగు నీటి సరఫరా ఏర్పాటు చేసి అందరి మన్ననలు, అభిమానం చూరగొని అన్ని వర్గాల నాయకులు, ప్రజల మద్దతుతో ఉమ్మడి అభ్యర్థిగా ఇమాంపూర్ గ్రామ అభివృద్ధికి శాయాశక్తుల కృషి చేసి మంచి పేరు ప్రతిష్టలు తెస్తామని తెలిపారు. ఆలయ అభివృద్ధికి సైతం సహకరించి తన ఉదారత చాటినట్లు తెలిపారు. గతంలో తన మామ బక్క సత్యనారాయణ గౌడ్ ఉప సర్పంచ్‌గా, ఉప సర్పంచ్ ల ఫోరం రాష్ట్ర ఉపాధ్యక్షులుగా ఎనలేని అనుభవంతో సేవచేసి మంచి పేరు తెచ్చాడని మరింత అభివృద్ధికి అవకాశం కల్పిస్తే మాకు ఉన్న అనుభవంతో రెట్టింపు అభివృద్ధి చేస్తానని తెలిపారు.




## మీడియా సెంటర్‌ను సందర్శించిన సాధారణ పరిశీలకురాలు

**మహబూబ్ నగర్ టౌన్ డిసెంబర్ 01 (జనం సాక్షి):**
సాధారణ పరిశీలకురాలు కాత్యాయనీ దేవి కలెక్టరేట్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన మీడియా సెంటర్‌ను సోమవారం సందర్శించారు. ఈ సందర్భంగా ఆమె మీడియా సెంటర్ యొక్క పనితీరును పరిశీలించారు. సంబంధిత అధికారులతో మాట్లాడుతూ ఎప్పటికప్పుడు గ్రామ పంచాయతీ ఎన్నికలకు సంబంధించిన సమాచారాన్ని సేకరించి ప్రింట్, ఎలక్ట్రానిక్ మీడియా ప్రతినిధులకు అందించాలని అన్నారు. ప్రతిరోజు ప్రింట్, ఎలక్ట్రానిక్ మీడియాలో వస్తున్న వార్తలను పరిశీలించి మోడల్ కోడ్ ఆఫ్ కండక్ట్ యమ్ సి సి కు సంబంధించిన వార్తలను గుర్తించి సంబంధిత అధికారులకు తెలియజేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో మీడియా నోడల్ అధికారి, జిల్లా పౌర సంబంధాల అధికారి పి శ్రీనివాస్, సీనియర్ అసిస్టెంట్ కృష్ణయ్య,సిబ్బంది పాల్గొన్నారు.

## బిఆర్ఎస్ అభ్యర్థి గెలుపే లక్ష్యంగా పనిచేయాలి

**- బిఆర్ఎస్ యూత్ అధ్యక్షుడు చింతపల్లి చండీశ్వర్ గౌడ్**



**చారకొండ, డిసెంబర్ 1 (జనంసాక్షి)**
బిఆర్ఎస్ అభ్యర్థి గెలుపే లక్ష్యంగా పనిచేయాలని బిఆర్ఎస్ యూత్ అధ్యక్షుడు చింతపల్లి చండీశ్వర్ గౌడ్ అన్నారు. సోమవారం ఆయన మాట్లాడుతూ బిఆర్ఎస్ పార్టీ ముందంజలో ఉందని,కాంగ్రెస్,బిజెపి పార్టీలు ఓటింగ్ శాతం పెంచుకున్నప్పటికి బిఆర్ఎస్ పార్టీ మాత్రం విజయం బావుటవైపు దూసుకెళ్తుందని అన్నారు. రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో టిఆర్ఎస్ పార్టీ జెండా ఎగురవేయాలని ఆయన అన్నారు. టిఆర్ఎస్ పార్టీ అభ్యర్థుల గెలుపుకు కృషి చేయాలని ఆయన కోరారు.పార్టీ కోసం కష్టపడ్డ ప్రతి ఒక్క కార్యకర్తకి గుర్తింపు లభిస్తుందని ఆయన తెలియజేశారు.అమలు కానీ హామీలతో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిందని ప్రజలు బిఆర్ఎస్ వైపు చూస్తున్నారు అని అన్నారు.

## ఘనంగా పోలీస్ కిష్టన్న 16వ వర్ధంతి

**చిన్న శంకరం పేట డిసెంబర్ 1 (జనం సాక్షి)**
పోలీస్ కిష్టన్న ముదిరాజ్ ముద్దుబిడ్డ 16వ వర్ధంతి సందర్భంగా మెదక్ జిల్లా ముదిరాజ్ సంఘం నాయకులు ఆయన విగ్రహానికి పూలమాలవేసి నివాళులు అర్పించారు. మలిదశ తెలంగాణ ఉద్యమంలో కానిస్టేబుల్ గా ఉన్న పోలీస్ కిష్టన్న తన సర్వీస్ రివాల్వర్‌తో కాల్చుకొని తెలంగాణ గురించి ప్రాణాలు అర్పించిన తొలి అమరవీరుడు. కిష్టన్న ముదిరాజులను బిసి డి నుండి ఏలోకి మార్చాలని జనాభా లెక్క ప్రకారం ముదిరాజులను అన్ని రంగాలలో ప్రాధాన్యత ఇవ్వాలని అన్నారు ఈ కార్యక్రమంలో ముదిరాజ్ సంఘం నాయకులు బండి గోపాలకృష్ణ ముదిరాజ్, శ్రీనివాస్ ముదిరాజ్ సురేష్ ముదిరాజ్ నిర్మలాదేవి ముదిరాజ్ నారాయణ ముదిరాజ్ ఆంజనేయులు ముదిరాజ్ నర్సింలు ముదిరాజ్ యాదగిరి ముదిరాజ్ లు పాల్గొన్నారు.





## రెండో రోజు 46 సర్పంచులనామినేషన్లు

**మల్దకల్ డిసెంబర్1 (జనంసాక్షి)**
రెండవ సాధారణ గ్రామపంచాయతీ ఎన్నికలు 2025లో భాగంగా సోమవారం క్లస్టర్ పరిధిలోని నామినేషన్లను దాఖలు చేసినట్లు ఎంపీడీవో ఆంజనేయరెడ్డి తెలిపారు. మొత్తం 46 నామినేషన్లు సర్పంచ్లకు,81వార్డులకు నామినేషన్లను వేసినట్లు ఎంపీడీవో ఆంజనేయ రెడ్డి తెలిపారు.ఎంపీడీవో, ఎంపీఓ,రిటర్నింగ్ అధికారులు,సహాయ రిటర్నింగ్ అధికారులు పంచాయతీ కార్యదర్శులు కార్యాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు. ఉదయం 10 నుంచి సాయంత్రం ఐదు గంటల వరకు నామినేషన్లను తీసుకున్నట్లు ఆయన తెలిపారు.నామినేషన్ల కేంద్రాల వద్ద పోలీసు బందోబస్తు ఏర్పాటు చేశారు.అభ్యర్థులు పురోహితుల వద్ద పంచాంగాలు మంచి దినాలు చూసి నామినేషన్లను వేస్తున్నారు.చివరి రోజు నామినేషన్లు భారీ ఎత్తున పడే అవకాశం ఉంది.నామినేషన్ కేంద్రాల వద్ద తమ మద్దతు దారులతో నేతలు వచ్చి నామినేషన్లను వేస్తున్నారు. జిల్లా కలెక్టర్ బిఎం సంతోష్ తాటికుంట,మల్దకల్ నామినేషన్ కేంద్రాలను తనిఖీ చేశారు.

## ప్రజల సహకారంతో గ్రామాభివృద్ధికి కృషి చేస్తా

**- సర్పంచ్ అభ్యర్థిగా శైలజరెడ్డి**



**మల్దకల్ డిసెంబర్ 1 (జనంసాక్షి)**
ప్రజల సహకారంతో గ్రామాభివృద్ధికి కృషి చేస్తానని,తనను ఆశీర్వదించి గెలిపిం చాలని బిజ్వారంగ్రామ సర్పంచ్ అభ్యర్థి శైలజరెడ్డి కోరారు. సోమవారం బిజ్వా రం గ్రామంలోని నామినేషన్ వేసిన సందర్భంగా ఆమె మాట్లాడుతూ గ్రామ సర్పంచ్ కాంగ్రెస్ పార్టీ బలపరిచిన అభ్యర్థిగా పోటీ చేస్తున్న గ్రామ ప్రజలు ఆశీర్వదించి గెలిపించాలని కోరారు.కాంగ్రెస్ ప్రభుత్వం చేపట్టిన పథకాలను అందేలా



కృషి చేస్తామని ఆమె తెలిపారు.గతంలోబిజ్వారం గ్రామ ప్రజలకు చేదుడు, వాదుడుగా ఉంటూ తనకు తోచిన సహాయం చేయడం జరిగింద న్నారు. ప్రజలకు ఎల్లప్పుడూ అందుబాటులో ఉంటూ సేవ చేస్తామన్నారు.ఈమె వెంట మాజీ ఎంపీపీలు రాజారెడ్డి, సత్యారెడ్డి,తిమ్మారెడ్డి,డి.సత్య రెడ్డి, మీసాలరాజారెడ్డి, ఎల్ఐసి శ్రీనివాస్ రెడ్డి,సోమేశ్ రెడ్డి, కృష్ణమూర్తి, అహ్మద్,గోకరన్న,ఆశన్న,గ్రామ ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# మెదక్‌ను సుందరనందనవనంగా తీర్చిదిద్దే బాధ్యత నాదే

- మెదక్ ఎమ్మెల్యే డాక్టర్ మైనం పల్లి రోహిత్ రావ్
- పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపనలు, ప్రారంభోత్సవాలు



**మెదక్ జిల్లా బ్యూరో, డిసెంబర్ 1 (జనం సాక్షి ):** మెదక్ మున్సిపాలిటీ అభివృద్ధి వైపు దూసుకెళ్తుందని మెదక్ ఎమ్మెల్యే డాక్టర్ మైనం పల్లి రోహిత్ రావ్ తెలిపారు. సోమవారం మెదక్ పట్టణంలోని 7,8,20 వార్డులలో పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపన లు ప్రారంభోత్సవాలు చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ మెదక్ పట్టణాన్ని సుందరనందనవనంగా తీర్చిదిద్దే బాధ్యత తనదేనన్నారు. ఇటీవల పట్టణాభివృద్ధి కోసం రూ టియూఎఫ్ఐడిసి ద్వారా రూ 55కోట్లు వచ్చాయని, వాటిని సైతం త్వరలోనే ప్రారంభిస్తామని తెలిపారు. అభివృద్ధి, సంక్షేమం విషయంలో ఏలాంటి రాజీలేదని, నియోజకవర్గ అభివృద్ధియే తన ఆకాంక్ష అని ఎమ్మెల్యే తెలిపారు. రెండేళ్ల తమ ప్రభుత్వ పాలనలో నియోజకవర్గానికి కోట్లాది రూపాయల నిధులు తీసుకొచ్చామన్నారు. రానున్న రోజుల్లో మరిన్ని నిధులు తెచ్చి మెదక్ మున్సిపాలిటీ నీ అభివృద్ధి వైపు తీసుకెళ్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమం లో మున్సిపల్ మాజీ చైర్మన్ తొడుపునూరి చంద్రపాల్, మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ మేడి మధుసూదన్ రావ్ మాజీ కౌన్సిలర్లు లక్ష్మీనారాయణ గౌడ్, మమత, శ్రీధర్ యాదవ్,దొంతి ముత్యం గౌడ్, లింగం హంజాద్, గంగాధర్,శివరామ కృష్ణ, పురం వెంకట నారాయణ హరిత నర్సింగ్ రావ్, బట్టి సులోచన, గోదల జ్యోతి, స్వరూప, దయా సాగర్, భానీ మున్సిపల్ కమిషనర్ శ్రీనివాస్ రెడ్డి, డిఈ మహేష్ తదితరులు పాల్గొన్నారు.

# ఎన్నికలకే సీఎం బహిరంగ సభ : బీఆర్ఎస్




**హుస్నాబాద్ డిసెంబర్ 1 జనం సాక్షి:** హుస్నాబాద్ పట్టణంలో సోమవారం బీఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యం లో విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా పార్టీ ప్రతినిధులు మాట్లాడుతూ ఈ నెల 3వ తేదీన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి హుస్నా బాద్‌లో నిర్వహించనున్న అభివృద్ధి కార్యక్రమాల పేరిట బహిరంగ సభ కేవలం సర్పంచ్ ఎన్నికల ప్రచారం కోసమేనని ఆరోపించారు. సర్పంచ్ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీకి ప్రజలు గట్టి గుణపాఠం చెబుతారనే భయం పట్టుకున్నదని, శాసనసభ ఎన్నికల్లో ఇచ్చిన హామీలను కాంగ్రెస్ ప్రభుత్వం నెరవేర్చలేదని విమర్శించారు. గౌరవెల్లి ప్రాజెక్టు గురించి ఇప్పుడు మాట్లాడుతున్నా, బీఆర్ఎస్ హయాంలోనే ఆ ప్రాజెక్టు 98 శాతం పనులు పూర్త య్యాయని తెలిపారు. హుస్నాబాద్ అభివృద్ధి చేసిన ఘనత మాజీ మంత్రి సతీష్ కుమార్‌దేనని పేర్కొన్నారు. రెండు సంవత్సరాలుగా హుస్నాబాద్‌కు ముఖ్యమంత్రి రాకపోగా, ఇప్పుడు ఎన్నికల ప్రచారం కోసం మాత్రమే సభ ఏర్పాటు చేయడం ప్రజలను మభ్యపెట్టడమేనని ఆరోపించారు. గతంలో మంత్రి పొన్నం ప్రభాకర్ తెచ్చిన నిధులతో చేసిన శంకుస్థాపనలనే మళ్లీ ముఖ్యమంత్రి పేరుతో ప్రకటించబోతున్నారని విమర్శలు గుప్పించారు. గౌరవెల్లి ప్రాజెక్టు కాలువల పనులకు 430 కోట్ల రూపాయల నిధులు తెచ్చామని గొప్పలు చెప్పుకుంటున్నా, ప్రాజెక్టు పట్ల మంత్రి ఎప్పుడూ శ్రద్ధ చూపలేదని తెలిపారు. హుస్నాబాద్ పట్టణంలోని ప్రతి వార్డుకు 50 లక్షలు కేటాయించి అభివృద్ధి చేస్తామని చెప్పినా, కొన్ని వార్డుల్లో పనులు ప్రారంభం కాలేదని పేర్కొన్నారు. అకాల వర్షాలతో నష్టపోయిన రైతులకు నష్టపరిహారం ఇప్పటికీ ఇవ్వలేదని, సన్నం రకం వడ్ల బోనస్ కూడా ప్రకటించకపోవడం కాంగ్రెస్ ప్రభుత్వ వైఫల్యమని అన్నారు. గత శాసనసభ ఎన్నికల్లో ఇచ్చిన హామీలను నెరవేర్చని కాంగ్రెస్ ఇప్పుడు సర్పంచ్ ఎన్నికల్లో గెలవడానికి బహిరంగ సభలను వినియోగించుకుంటోందని, ముఖ్యమంత్రి ప్రజలకు ఇచ్చిన హామీలను ఎప్పుడు నెరవేర్చుతారో బహి రంగ సభలో చెప్పాలని బీఆర్ఎస్ పార్టీ డిమాండ్ చేసింది. ఈ సమావేశంలో సుద్దాల చంద్రయ్య, అయిలేని మల్లికార్జున రెడ్డి, ఎం.ఏ. అన్వర్ పాషా, సూరంపల్లి పరశురాం, యాస శ్రీనివాస్, వికాస్ యాదవ్, బొజ్జ హరీష్, మల్కిరెడ్డి మోహన్ రెడ్డి, భూక్యా రాజు నాయక్, శ్యాంసుందర్ గౌడ్, గూల్ల పైడిద్దరాజు, గూల్ల కనకయ్య పాల్గొన్నారు.



## ఇస్లాంపూర్ జేజపట్నం సర్పంచ్ అభ్యర్థిగా గొల్లపల్లి సంతోష్ రెడ్డి నామినేషన్

**తూప్రాన్, డిసెంబర్, 1(జనం సాక్షి):** తూప్రాన్ మండలం ఇస్లాంపూర్ గ్రామ పంచాయతీ ఎన్నికల సమరంలో సర్పంచ్ అభ్యర్థిగా గొల్లపల్లి సంతోష్ రెడ్డి తన నామినేషన్ పత్రాలను ఎన్నికల రిటర్నింగ్ అధికారి కి సమర్పించారు. ఈ సందర్భంగా గొల్లపల్లి సంతోష్ రెడ్డి మాట్లాడుతూ రాజకీయంగా అపార అనుభవం ఉన్న తమ కుటుంబం నుంచి సర్పంచ్‌గా పోటీ చేస్తున్నందున అన్ని వర్గాల ప్రజలు తమ సంపూర్ణ మద్దతు ఇవ్వాలని ఆమె కోరారు. గ్రామ అభివృద్ధికి శాయాశక్తుల కృషి చేస్తానని తెలిపారు. గ్రామ అభివృద్ధి కోసం తనను బలపరచాలని ప్రజలకు పిలుపునిచ్చారు. ఆయన వెంట మాజీ సర్పంచ్ జంగం రమేష్ తదితరులు పాల్గొన్నారు.

# రెండవ రోజు కొనసాగిన నామినేషన్ల పర్వం



**రాయికోడు,డిసెంబర్01,(జనం సాక్షి)**
మండల పరిధిలోని ఆయా గ్రామాలలో రెండో రోజైన సోమవారం గ్రామపంచాయతీ సర్పంచ్,వార్డు సభ్యుల ఎన్నికలకు సంబంధించిన నామినేషన్ల పర్వం అట్టాహసంగ కొనసాగింది.ఆయా గ్రామాల్లోని ఇరు పార్తిల నాయకులు అభ్యర్థులు భాజా భజంత్రీలతో తరలివెల్లి ఏర్పాటు చేసిన కౌంటర్ల వద్ద తమ తమ నామినేషన్ల పత్రాలను రిటర్నింగ్ అధికారుల వద్ద అందజేశారు.

**బిర్ఎస్ నుంచి కాంగ్రెస్‌లో చేరిక..**

నాగ్వార్ గ్రామానికి చెందిన పలువురు బి ఆర్ ఎస్ నాయకులు కార్యకర్తలు జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ జి అంజయ్య సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు. వీరికి చైర్మన్ అంజయ్య పార్టీ కండువాలు కప్పి సాధారణంగా



ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ సీనియర్ నాయకులు జ్ఞానేశ్వర్, జి విట్టల్ తదితరులు పాల్గొన్నారు.

# ఎన్నికల నిర్వహణలో రిటర్నింగ్ అధికారుల పాత్ర కీలకం





**- జిల్లా ఎన్నికల అధికారి జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్**

మెదక్ జిల్లా బ్యూరో డిసెంబర్ 1 (జనం సాక్షి): గ్రామ పంచాయతీ ఎన్నికల నిర్వహణలో రిటర్నింగ్ అధికారుల పాత్ర అత్యంత కీలకమని జిల్లా ఎన్నికల అధికారి, జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ తెలిపారు. సోమవారం ఐడిఓసి కార్యాలయంలో స్టేజ్-2 రిటర్నింగ్ అధికారులకు నిర్వహించిన శిక్షణ కార్యక్రమంలో ఆయన పాల్గొని ముఖ్య సూచనలు అందించారు.

ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, ఎన్నికల నిర్వహణలో లాజిస్టిక్స్, మాన్‌పవర్ వినియోగం, నామినేషన్ స్వీకరణ నుండి ఓట్ల లెక్కింపు వరకు ప్రతి దశలో రిటర్నింగ్ అధికారులు పూర్తి అవగాహన కలిగి ఉండాలని అన్నారు. నామినేషన్లు స్వీకరించే దశ నుండి గెలుపొందిన అభ్యర్థుల జాభితా ప్రకటన వరకు నిర్వర్తించే ప్రతి పని అత్యంత బాధ్యతాయుతమైందని పేర్కొన్నారు. ఎన్నికల నిర్వహణను పారదర్శకంగా, నిష్పక్షపాతంగా కొనసాగించేందుకు స్టేజ్ -2 అధికారులు పర్యవేక్షణ, సమన్వయం, భద్రత, పోలింగ్ సిబ్బంది శిక్షణ, పోలింగ్ మెటీరియల్ పంపిణీ, తిరిగి స్వీకరణ వంటి ప్రక్రియలను పకడ్బందీగా నిర్వహించాలని సూచించారు. గ్రామ పంచాయతీ ఎన్నికల కోసం ప్రతి పంచాయతీకి అవసరమైన స్టేజ్-2 సిబ్బంది ఏర్పాట్లు పూర్తి చేసినట్లు తెలిపారు. తదుపరి మాస్టర్ ట్రైనర్ జిల్లా సైన్స్ అధికారి రాజిరెడ్డి స్టేజ్-2 అధికారుల విధులు, బాధ్యతలపై పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా అవగహన కల్పించారు. ఈ సమావేశంలో డిపిఓ యాదయ్య, జడ్పీ సీఈఓ ఎల్లయ్య, డి ఆర్ డి ఓ పి డి శ్రీనివాసరావు, జిల్లా సైన్స్ అధికారి రాజిరెడ్డి, ఎంపీడీవోలు, స్టేజ్-2 అధికారులు, ప్రత్యేక అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# ఎన్నికలు ప్రశాంతంగా జరిగేందుకు సహకరించాలి



**- జిల్లా ఎస్పీ డి.వి. శ్రీనివాస రావు**

**మెదక్ జిల్లా బ్యూరో, డిసెంబరు 1 (జనం సాక్షి):** గ్రామ పంచాయతీ ఎన్నికలు శాంతియుతంగా, నిష్పక్షపాతంగా నిర్వహించేందుకు ప్రతి ఓటరు, ప్రతి గ్రామస్థుడు పోలీసు శాఖకు సహకరించాలని జిల్లా ఎస్పీ డి.వి. శ్రీనివాస రావు తెలిపారు. జిల్లాలోని హవేలీ ఘనపూర్ పోలీస్ స్టేషన్ పరిధిలోని గాజిరెడ్డిపల్లి, గాజిరెడ్డిపల్లి తండా, బూర్గుపల్లి, గ్రామలకు చెందిన ప్రజలకు ఈ రోజు నిర్వహించిన ఎన్నికల అవగాహన సమావేశంలో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ, ఎన్నికల సమయంలో ఎలాంటి గొడవలు, గ్రూపు దాడులు, అల్లర్లు, అనవసర ర్యాలీలు జరగకుండా ప్రజలు జాగ్రత్తగా ఉండాలని సూచించారు. ఎన్నికల ప్రవర్తన నియమావళిని ఎవరు ఉల్లంఘించినా కఠిన చర్యలు తప్పవని, గత ఎన్నికల మాదిరిగా ఉల్లంఘనలకు పాల్పడినవారిని బైండోవర్ చేసే ప్రక్రియను కఠినంగా అమలు చేస్తామని తెలిపారు. డబ్బు, మద్యం, బహుమతుల పంపిణీ పూర్తిగా నిషేధం అని స్పష్టం చేశారు. ప్రతి ఓటరు తన ఇష్టమైన అభ్యర్థికి ఎటువంటి ఒత్తిడి లేకుండా స్వేచ్ఛగా ఓటు వేయాలని, ఓటర్లను బెదిరించడం, ప్రలోభపెట్టడం, బలవంతం చేయడం నేరమని చెప్పారు. ప్రచారం సంబంధిత అధికారుల అనుమతి తీసుకొని మాత్రమే నిర్వహించాలని, స్పీకర్లు, మైకులు, పోస్టర్లు, ర్యాలీలు అన్నీ అనుమతి తీసుకొని నిర్వహించాల్సిందిగా సూచించారు. పోలింగ్ స్టేషన్ వద్ద మొబైల్ ఫోన్లు, పార్టీ చిహ్నాలు, తీసుకురావడం నిషేధం. ఓటర్లు శాంతియుతంగా క్యూలో నిలబడి ఓటు వేయాలని, ఓటర్ ఐడి లేదా ఇతర ప్రభుత్వ గుర్తింపు కార్డు తప్పనిసరిగా తీసుకురావాలని చెప్పారు. ఎన్నికల నిబంధనలు ఉల్లంఘించేవారి గురించి లేదా అనుమానాస్పద వ్యక్తులపై వెంటనే డయల్ 100 లేదా స్థానిక పోలీసులను సమాచారం ఇవ్వాలని కోరారు. ఎన్నికల ఫలితాల అనంతరం జరుపుకునే సంబరాలు, బాణసంచా, ర్యాలీలు పోలీసుల అనుమతి లేకుండా నిర్వహించరాదని తెలిపారు. ప్రజ లందరూ పోలీసులకు పూర్తి సహకారం అందించి, ఎన్నికలను పూర్తిగా ప్రశాంతంగా నిర్వహించేలా ముందుకురావాలని జిల్లా ఎస్పీ తెలిపారు.



# జర్నలిస్టుల మహా ధర్నా విజయవంతం చేయండి

**జర్నలిస్టులపై ప్రభుత్వ నిర్లక్ష్య ధోరణి తగదు**
**టియుడబ్ల్యూజె అధ్యక్షులు ఎం.డీ. మిన్హాజ్**

**జహీరాబాద్, డిసెంబర్ 01(జనం సాక్షి)**
జర్నలిస్టులు ఎదుర్కొంటున్న సమస్యల పరిష్కారానికి తెలంగాణ యూనియన్ ఆఫ్ వర్కింగ్ జర్నలిస్ట్స్ ఆధ్వర్యంలో డిసెంబర్ 3న హైదరాబాద్‌లో నిర్వహిస్తున్న మహా ధర్నా విజయవంతం చేయాలని జహీరాబాద్ టియుడబ్ల్యూజె అధ్యక్షులు ఎం.డీ. మిన్హాజ్ పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం జర్నలిస్టులకు ఇవ్వాల్సిన రెగ్యులర్ అక్రెడిటేషన్ కార్డులు ఇవ్వకుండానే కాలయాపన చేస్తోందని, హెల్త్ కార్డుల విషయంలో పూర్తిగా నిర్లక్ష్యం చూపుతోందని విమర్శించారు.

జర్నలిస్టుల సమస్యల పరిష్కారంపై యూనియన్ ప్రతినిధి బృందం మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డిని పలుమార్లు కలిసి వినతి పత్రాలు సమర్పించినప్పటికీ గత 20 నెలలుగా కొత్త అక్రెడిటేషన్ కార్డులు జారీ చేయడం లేదని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. ఇక పాత అక్రెడిటేషన్ కార్డులను దఫాదఫాలుగా మాత్రమే రీన్యువల్ చేస్తూ, కొత్త కార్డుల జారీ విషయాన్ని అధికారులు అనవసర కారణాలు చెబుతూ వాయిదా వేస్తున్నారని మండిపడ్డారు. ప్రభుత్వ నిర్లక్ష్య ధోరణిపై నిరసనగా డిసెంబర్ 3న ఉదయం 10 గంటలకు మసాబ్ ట్యాంక్, హైదరాబాద్‌లోని రాష్ట్ర సమాచార శాఖ కమిషనర్ కార్యాలయం వద్ద మహా ధరణా చేపడుతున్నామని, ఈ ధర్నాకు జహీరాబాద్ నియోజకవర్గంలోని జర్నలిస్టులు భారీగా హాజరై విజయవంతం చేయాలని కోరారు.



# యావపూర్ సర్పంచ్ అభ్యర్థిగా చెట్లపల్లి చంద్రశేఖర్ నామినేషన్

**తూప్రాన్ డిసెంబరు 1(జనం సాక్షి):**
మండలంలోని యావాపూర్ గ్రామ సర్పంచ్ అభ్యర్థిగా చెట్లపల్లి చంద్రశేఖర్ మండల బిఆర్ఎస్ అధ్యక్షులు బాబుల్ రెడ్డి మాజీ ఎంపిటిసి సంతోష్ రెడ్డి, మాజీ సర్పంచ్ నరసింహారెడ్డి, నాయకులు గ్రామ కార్యకర్తలతో బైక్ భారీ ర్యాలీతో వచ్చి నామినేషన్ వేశారు. గ్రామ అభివృద్ధికి కృషి చేస్తానని చంద్రశేఖర్ తెలిపారు.

# కాలకల్ చెక్ పోస్ట్ వద్ద ఐదు లక్షలు స్వాధీనం



**తూప్రాన్ డిసెంబరు 1(జనం సాక్షి):** ఎన్నికల నియమావళి అమలు నేపథ్యంలో, తూప్రాన్ సీఐ రంగకృష్ణ మనోహరాబాద్ ఎస్సై సుభాష్ గౌడ్ ఐడి పార్టీ నిర్వహించిన వాహన తనిఖీల సమయంలో, మనోహరాబాద్ పీఎస్ పరిధిలోని కల్లకల్ గ్రామం వద్ద అనుమానా స్పదంగా బైక్ మీద ప్రయాణిస్తున్న కుచారం గ్రామ నివాసి మనోజ్ కుమార్‌ను తనిఖీ చేయగా, అతని వద్ద చట్టబద్ధ ఆధారాలు లేని రూ.5,00,000/- నగదు ఉన్నట్లు తెలిపారు. స్థలంలోనే పంచనామా చేసి, స్వాధీనం చేసిన నగదును సీజ్ మెమోతో పాటు సంబంధిత రికార్డుల్లో నమోదు చేసినట్లు చెప్పారు. స్వాధీనం చేసిన మొత్తాన్ని తదుపరి చట్టపరమైన చర్యల కోసం తూప్రాన్ ఆర్డీవో కు అప్పగించినట్లు చెప్పారు. ఎన్నికల నియమావళి అమలులో భాగంగా, అక్రమ రవాణా, అనధికార నగదు ప్రవాహం మరియు ఇతర ఉల్లంఘనలను నిరోధించేందుకు ఈ తనిఖీలు నిరంతరంగా కొనసాగుతున్నాయి.

## ఘనపూర్ సర్పంచ్ అభ్యర్థిగా నవీన్ నామినేషన్

**తూప్రాన్ డిసెంబరు 1 (జనం సాక్షి):** మండలంలోని ఘన పూర్ గ్రామ సర్పంచ్ అభ్యర్థిగా నవీన్ నామినేషన్ వేశారు. గతంలో ఉప సర్పంచ్‌గా ప్రజలకు అందు బాటులో ఉంది. సేవలు చేశానని తనను గెలుస్తారని ధీమా వ్యక్తం చేశారు.



# సీఎం బందోబస్తు సిబ్బందిని ప్రశంసించిన ఎస్పీ



**వనపర్తి/ ఆత్మకూరు డిసెంబర్ 1 జనంసాక్షి** ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆత్మకూరు శంకుస్థాపనల పర్యటన ఎలాంటి అవాంఛనీయ ఘటనలు లేకుండా, పూర్తి శాంతియుత వాతావరణంలో విజయవంతంగా కొనసాగిందని, వనపర్తి జిల్లా ఎస్పీ సునిత రెడ్డి, ప్రత్యక్ష పర్యవేక్షణలో సమగ్ర బందోబస్తు ఏర్పాట్లు చేసి, అన్ని విభాగాలు సమన్వ యంతో పని చేశారని ఎస్పీ అన్నారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ ముఖ్యమంత్రి పర్యటన సందర్భంగా శాంతి భద్రతల పరిరక్షణలో ప్రతి పోలీసు అధికారి, కానిస్టేబుల్ స్థాయి వరకు అందరూ చూపిన కర్తవ్యనిబద్ధత ప్రశంసనీయమైనది. విభాగాల మధ్య అద్భుత సమన్వయం, సమయపాలన, శ్రద్ధతో వ్యవహరించడం వలన పర్యటన ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు లేకుండా విజయవం తంగా ముగిసింది. తమ విధుల్లో అంకితభావంతో విధులు నిర్వహించిన ప్రతి పోలీసు సిబ్బందికి ఎస్పీ హృదయపూర్వక అభినందనలు తెలియజేశారు.

## కాళ్ళకల్ సర్పంచ్ అభ్యర్థిగా మాజీ ఎంపీపీ పురం నవనీత రవి నామినేషన్



**తూప్రాన్ డిసెంబర్ 1 (జనం సాక్షి):** మనోహరాబాద్ మండలంలోని కాళ్లకల్ గ్రామ సర్పంచ్‌గా మాజీ ఎంపీపీ పురం నవనీత రవి నామినేషన్ వేశారు. మనోహరబాద్ ఎంపిపిగా అనేక అభివృద్ధి పనులు చేశానని కాలకల్ ప్రజలు తనను గెలిపిస్తారని అన్నారు.

## ఘనంగా పోలీస్ కిష్టయ్య ముదిరాజ్ 16వ వర్ధంతి వేడుకలు

**గద్వాల నడిగడ్డ,డిసెంబర్ 1 (జనం సాక్షి)**
గద్వాల పట్టణ కేంద్రంలోని రాజీవ్ సర్కిల్,పాత బస్టాండ్ నందు తెలంగాణ మలిదశ ఉద్యమ తొలి అమరుడు పుట్టకొక్కుల కానిస్టేబుల్ కిష్టయ్య ముదిరాజ్ 16వ వర్ధంతి సందర్భంగా జోగులాంబ గద్వాల జిల్లా తెలుగు ముదిరాజ్ మత్స్యకారుల సంఘం ఆధ్వర్యంలో వారి చిత్రపటానికి పూలమాలవేసి నివాళు లర్పించారు. ఈ సందర్భంగా జిల్లా అధ్యక్షులు కబీర్ దాస్ నరసింహులు ముదిరాజ్ మాట్లాడుతూ తెలంగాణ మలిదశ ఉద్య మంలో ప్రభుత్వం ఉద్యోగంలో ఉన్న నేను అమరుడు అయితే ప్రభుత్వం కళ్లు తెరుస్తుంది అని లైసెన్స్ రివాల్వర్ తో సెల్ టవర్ ఎక్కి జై తెలంగాణ అని కాల్చుకొని మొట్టమొదటిగా అమరుడైన వ్యక్తి పోలీస్ కిష్టయ్య అన్నారు. విగ్రహాన్ని ట్యాంకు బండి పైన ఏర్పాటు చేయాలని ప్రభుత్వాన్ని కోరారు. ఈ కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి తోట జనార్దన్,తెలంగాణ ప్రజా ఫ్రంట్,రిటైర్డ్ ఫిజికల్ డైరెక్టర్ ప్రభాకర్,జిల్లా సలహాదారులు లక్ష్మన్న,తాలూకా అధ్యక్షులు టిఎన్ఆర్ జగదీష్, జిల్లా యువజన అధ్యక్షులు అడ్వకేట్ పాండు,జిల్లా ఉపాధ్యక్షులు గబ్బర్ శీను,జిల్లా జాయింట్ సెక్రెటరీ కొత్తపల్లి అంజి,నెంబర్ నరసింహులు,గద్వాల పట్టణ అధ్యక్షుడు వంట భాస్కర్,చాపల చిన్న, మధు,గద్వాల పట్టణ ప్రధాన కార్యదర్శి డబ్బులేటి నరసింహులు, వీరేష్, టి ఎన్ ఆర్ అంజి, టి ఎన్ ఆర్ గోపి,ముదిరాజ్ యూత్ పాల్గొన్నారు.



# నామినేషన్ ప్రక్రియను పరిశీలించిన ఎస్పీ

**చిన్న శంకరంపేట్ డిసెంబర్ 1(జనం సాక్షి)**
పంచాయతీ ఎన్నికల రెండో విడత నామినేషన్ దాఖలు ప్రక్రియలో భాగంగా భద్రతా ఏర్పాట్లను మరింత పటిష్టం చేయడానికి మెదక్ జిల్లా ఎస్పీ డి. వి. శ్రీనివాస రావు, సోమవారం స్వయంగా పర్యటించి పరిశీలిచారు. ఈ సందర్భంగా మెదక్, శంకరంపేట్–ఆర్, మండలాల్లోని ఎంపీడిఓ కార్యాలయాల్లో ఏర్పాటు చేసిన నామినేషన్ కేంద్రాలను సందర్శించి, అక్కడ అమలులో ఉన్న భద్రతా చర్యలు, పోలీసులు నిర్వహిస్తున్న బందోబస్తు విధులు, పర్యవేక్షణ వ్యవస్థలను సమగ్రంగా పరిశీలించారు. నామినేషన్ కేంద్రాల వద్ద రద్దీ తదితర అంశాలను గమనించి సంబంధిత అధికారులకు అవసరమైన సూచనలు ఇచ్చారు. ఎన్నికల ప్రక్రియ పూర్తిగా ప్రశాంతంగా సాగేందుకు సమస్యాత్మక పోలింగ్ స్టేషన్లపై ప్రత్యేక దృష్టి సారించాలని, ఎలాంటి అనవసర గుంపులు, గొడవలు, అవాంఛనీయ ఘటనలు చోటుచేసుకోకుండా



కట్టుదిట్టమైన చర్యలు తీసుకోవాలని ఎస్పీ అధికారులకు, సిబ్బందికి ఆదేశించారు. ఎన్నికల నామినేషన్ నుండి పోలింగ్ వరకు ప్రతి దశలో శాంతి–భద్రతల పరిరక్షణ అత్యంత ప్రాధాన్యతగల విషయమని, దీనిలో ఎలాంటి నిర్లక్ష్యం ఉండకూడదని ఎస్పీ స్పష్టం చేశారు. ఈ సందర్భంగా ఎస్పీ వెంట తూప్రాన్ డియస్పి నరేందర్ గౌడ్, రామాయంపేట్ సీఐ వెంకట రాజా గౌడ్, ఎస్బి సీఐ సందీప్ రెడ్డి, సిబ్బంది ఉన్నారు.

## రంగంపేట బిఆర్ఎస్‌కి బిగ్ షాక్

<u>కాంగ్రెస్ పార్టీలో చేరిన టిఆర్ఎస్ గ్రామ పార్టీ అధ్యక్షుడు, మాజీ ఎంపీటీసీ భర్త</u>



**మెదక్, డిసెంబర్ 1(జనం సాక్షి):** స్థానిక ఎన్నికల వేళ మెదక్ జిల్లా కొల్చారం మండలం రంగంపేట బిఆర్ఎస్ పార్టీకి బిగ్ షాక్ తగిలింది. బిఆర్ఎస్ మూడు ముక్కలైంది. మాజీ ఎమ్మెల్యే మదన్ రెడ్డి, డిసిసి అధ్యక్షులు రెడ్డిపల్లి ఆంజనేయులు గౌడ్, జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ సుహాసిని రెడ్డి సమక్షంలో రంగంపేట గ్రామ టిఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు తలారి దుర్గేష్, మాజీ ఎంపీటీసీ గోకని మాధవి భర్త రాజా గౌడ్ కాంగ్రెస్ కండువా కప్పుకు న్నారు. అలాగే మాజీ ఉప సర్పంచ్ సార యాదయ్య, కోట శ్రావణ్, కొడకంచి జీవన్ గౌడ్, ఎంబరిశంకర్, గొకని అశోక్ గౌడ్, గోకని సాయగౌడ్, తలరి యేసు, మాజీ వార్డు సభ్యులు లింగపురం రాములు, చిలుక శేఖర్ గోకాని విరేష్ గౌడ్ కాంగ్రెస్ పార్టీలో చేరారు. ఈ కార్యక్రమంలో కొల్చారం మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు నాగుల గారి మల్లేశం గౌడ్, రంగంపేట తాజా మాజీ సర్పంచ్ బండి సుజాత రమేష్ గ్రామ శాఖ అధ్యక్షులు గుండా కృష్ణ మాజీ విద్యా కమిటీ చైర్మన్ కొంగుల రవీందర్ గౌడ్ మండల కాంగ్రెస్ ఉపాధ్యక్షులు ముత్యం గారి గోవర్ధన్ మండల సీనియర్ నాయకులు దేవ నగర్ శేఖర్ వెంకటేష్ గౌడ్ యాదగిరి రమేష్ పెద్ద ఎత్తున కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.



## ముమ్మరంగా .. తనిఖీలు

**పాపన్నపేట, డిసెంబర్ 1 (జనంసాక్షి) :**
పాపన్నపేటలో నార్కోటిక్ డాగ్ స్క్వాడ్ బృందాలు సోమవారం వివిధ చోట్ల ముమ్మరంగా తనిఖీలు నిర్వహించాయి. ప్రయాణ ప్రాంగణ ప్రాంతం,ప్రధాన చౌరస్తా,దుకాణాల్లో సిబ్బంది తనిఖీలు నిర్వహించారు. డ్రగ్స్,గంజాయి,ఇతర మత్తు పదార్థాలను గుర్తించేందుకు, అవాంఛనీయ ఘటనలు జరగకుండా తగు భద్రత చర్యలు చేపట్టినట్లు ఎస్ఐ శ్రీనివాస్ గౌడ్ వెల్లడించారు. ప్రత్యేక సిబ్బంది ఉన్నారు.

# కిష్టయ్య ముదిరాజ్ వర్ధంతిని అధికారంగా నిర్వహించాలి



### - ముదిరాజ్ మహాసభ

హుస్నాబాద్, డిసెంబర్ 1 జనం సాక్షి:
తెలంగాణ ఉద్యమంలో ప్రాణత్యాగం చేసిన పోలీసు కిష్టయ్య ముదిరాజ్ 16వ వర్ధంతి సభ హుస్నాబాద్ అంబేద్కర్ చౌరస్తాలో ఘనంగా నిర్వహించబడింది. ఈ కార్యక్రమాన్ని ముదిరాజ్ మహాసభ హుస్నాబాద్ మండల అధ్యక్షులు పొన్నబోయిన శ్రీనివాస్ ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడిన పొన్నబోయిన శ్రీనివాస్ “తెలంగాణ మలిదశ ఉద్యమంలో కిష్టయ్య ముదిరాజ్ చేసిన త్యాగం అమోఘం. కానిస్టేబుల్‌గా ఉద్యోగంలో ఉన్నప్పటికీ పేదల అభ్యుదయానికి, భావితరాల ??ల భవిష్యత్తు కోసం తెలంగాణ రావాలని ఆకాంక్షతో ఉద్యమంలో పాల్గొని, సెల్ టవర్‌పైకి ఎక్కి జై తెలంగాణ నినాదాలతో తన సర్వీసు రివాల్వర్‌తో పాయింట్ బ్లాక్‌లో కాల్చుకొని ప్రాణత్యాగం చేశారు. ఆయన వంటి అమరవీరుల వర్ధంతిని ప్రభుత్వం అధికారికంగా ప్రతి సంవత్సరం నిర్వహించాలి” అని డిమాండ్ చేశారు. పెండ్యాల ఐలయ్య మాట్లాడుతూ, “కిష్టయ్య ముదిరాజ్ ఫోటోలను ప్రతి పోలీస్ స్టేషన్లో ఏర్పాటు చేయాలి” అని పేర్కొన్నారు. గంగాధర్ రాజయ్య మాట్లాడుతూ, ఉద్యమాల్లో పేదవారి త్యాగాలను గుర్తించే విషయంలో ప్రభుత్వం మరింత శ్రద్ధ చూపాలని కోరారు. బీసీ నాయకులు కొయ్యడ కొమరయ్య మాట్లాడుతూ, తెలంగాణ కోసం అమరులైన కుటుంబాలకు మంత్రి పొన్నం ప్రభాకర్, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి దృష్టిని ఆకర్షించి సహాయం అందించాలని కోరారు. వెంకన్న గౌడ్ మాట్లాడుతూ, కిష్టయ్య ముదిరాజ్ వర్ధంతిని ప్రతి సంవత్సరం నిర్వహించడంతో పాటు ట్యాంక్ బండ్‌పై ఆయన విగ్రహాన్ని ప్రతిష్ఠించాలని సూచించారు. బొమ్మగాని సతీష్ మాట్లాడుతూ, “తన దగ్గర ఉద్యోగం ఉన్నప్పటికీ రాష్ట్రం కోసం ప్రాణత్యాగం చేసిన కిష్టయ్య కుటుంబాలను ప్రభుత్వాలు గౌరవించాలి” అని అన్నారు. కార్యక్రమంలో పొన్నం మల్లయ్య, రాగుల శ్రీనివాస్, పిట్టల బాలయ్య, కాశబోయిన సహదేవ్, గీకురు సంపత్, మౌటం ఐలయ్య, పోలవేణి శ్రీను, పి. నారాయణ తదితరులు పాల్గొన్నారు.

# టిజిఇజెఎసి రాష్ట్ర కార్యవర్గ సమావేశంలో కీలక నిర్ణయాలు




**హుస్నాబాద్ డిసెంబర్ 1 జనం సాక్షి:** టిజిఇజెఎసి రాష్ట్ర కార్యవర్గ సమావేశంలో ఉపాధ్యాయ, ప్రభుత్వ ఉద్యోగుల సమస్యలపై కీలకంగా చర్చించారు. ఈ సమావేశంలో పాల్గొన్న టీపీటీఎఫ్ రాష్ట్ర అధ్యక్షుడు చకినాల అనిల్ కుమార్ ప్రభుత్వం తక్షణం చర్యలు తీసుకోవాల్సిన అవసరాన్ని వెల్లడించారు. అనిల్ కుమార్ మాట్లాడుతూ, రాష్ట్ర ప్రభుత్వము హెల్త్ కార్డుల విడుదలను వేగవంతం చేయాలని, ఉద్యోగులు–పెన్షనర్లకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా వెంటనే పరిష్కారం చూపాలని డిమాండ్ చేశారు. అలాగే పెన్షనర్ల ప్రయోజనాలు, పెండింగ్ బిల్లుల చెల్లింపుల కోసం నెలకు కనీసం రూ.2,000 కోట్లు కేటాయించాలని సూచించారు.

విద్యాశాఖలో అమలు చేస్తున్న కామన్ సర్వీస్ రూల్స్లై స్పష్టత కోసం సంబంధిత అధికారులతో ప్రత్యేక సమావేశం ఏర్పాటు చేయాలంటూ కోరారు. అదేవిధంగా, ఉపాధ్యాయులకు ఇబ్బందులు కలుగుతున్న నేపథ్యం లో టెట్ రద్దు విషయంపై కేంద్ర ప్రభుత్వంపై ఒత్తిడి తీసుకురావాలి అని అభిప్రాయపడ్డారు. టీపీటీఎఫ్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి నన్నెబోయిన తిరుపతి, ఉపాధ్యాయ దర్శిని ప్రధాన సంపాదకులు నాగిరెడ్డి పాల్గొన్నారు.

# విద్యాశాఖలో పెండింగ్ సమస్యలపై టీపీటీఎఫ్ ప్రతినిధుల భేటీ



**హుస్నాబాద్, డిసెంబర్ 1, జనం సాక్షి :** ఉపాధ్యాయుల బదిలీలు, సమగ్ర శిక్ష సిబ్బంది సమస్యలు, ఎయిడెడ్ టీచర్ల వేతనాలు సహా పలు పెండింగ్ అంశాలపై టీపీటీఎఫ్ ప్రతినిధుల బృందం విద్యాశాఖ డైరెక్టర్ నవీన్ నికోలస్‌ను హైదరాబాద్‌లో కలిసింది. టీపీటీఎఫ్ రాష్ట్ర అధ్యక్షుడు చకినాల అనిల్‌కుమార్, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి నన్నెబోయిన తిరుపతి, ప్రధాన సంపాదకుడు నాగిరెడ్డి పాల్గొన్న ఈ సమావేశంలో వివిధ సమస్యలను డైరెక్టర్ దృష్టికి తీసుకెళ్లి తక్షణ పరిష్కారం కోరారు. 190 జీవో ఆధారంగా తాత్కాలిక బదిలీల ప్రక్రియ ఎన్నికల నియమావళి అనంతరం ప్రారంభిస్తామని డైరెక్టర్ భరోసా ఇచ్చారు. %బూూ% సిబ్బంది సమ్మెకాల వేతనాలను ప్రభుత్వం తిరస్కరించినప్పటికీ సెలవుల వినియోగంపై సంబంధిత అధికారులకు సూచనలు జారీ చేస్తామని తెలిపారు. సీనియర్ హెడ్మాస్టర్లను మండల %వీజూ%లుగా నియమించడాన్ని కూడా ఎన్నికల కోడ్ తర్వాత చేపడతామని స్పష్టం చేశారు. విద్యార్థుల %ఖీూ% ప్రక్రియను సులభతరం చేసేందుకు మొబైల్ యాప్‌లకు బదులుగా ప్రత్యేక పరికరాల ఏర్పాటు ప్రతిపాదనను బడ్జెట్ పరిశీలన అనంతరం నిర్ణయిస్తామని చెప్పారు. అంతేకాకుండా, ఎయిడెడ్ టీచర్ల వేతనాలు త్వరితగతిన విడుదల చేసే చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. ఈ సమావేశం ఉపాధ్యాయుల సమస్యల పరిష్కారానికి దోహదం చేస్తుందన్న నమ్మకాన్ని టీపీటీఎఫ్ ప్రతినిధులు వ్యక్తం చేశారు.

## చంద్రప్రభ వాహనంపై శ్రీస్వామి వారి ఊరేగింపు



**మల్దకల్ డిసెంబర్ 1 (జనంసాక్షి)** జోగులాంబ గద్వాల జిల్లా మల్దకల్ మండల కేంద్రంలోని ఆదిశిలా క్షేత్రంలో వెలిసిన శ్రీ స్వయంభు లక్ష్మి వెంకటేశ్వర స్వామి బ్రహ్మోత్సవాల్లో భాగంగా సోమవారం శ్రీ తిమ్మప్ప స్వామి చంద్రప్రభ వాహనంపై ఊరేగించారు. ఉదయం పంచామృతా భిషేకం, బలిహరణం,మయూర వాహన సేవ, అనం తరం అనుమతి హనుమత్ వా హనంచే బోడి ప్రభ కార్యక్రమాలు జరిగాయి. ఆలయ అర్చకులు మధుసూదనా చారి, రమేష్ ఆచారి, ఆలయ వ్యవస్థాపక వంశీయు లు శ్రీకృష్ణ మాన్య పట్వారి ప్రహ్లాద రావు, పట్వారి అరవింద్ రావు,చంద్రశేఖర రావు, వాల్మీకి పూజారులు తదితరులు పాల్గొన్నారు.

# బహిరంగ సభ ఏర్పాట్లు పరిశీలించిన మంత్రి పొన్నం

**హుస్నాబాద్ డిసెంబర్ 1 జనం సాక్షి:** హుస్నాబాద్‌లో ఈ నెల 3వ తేదీన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పాల్గొననున్న బహిరంగ సభ ఏర్పాట్ల ను మంత్రి పొన్నం ప్రభాకర్, అధికారులు, పలువురు ప్రముఖ నేతలతో కలిసి పరిశీలించారు. సభ నిర్వహణ కోసం అన్ని ఏర్పాట్లు వేగవంతం చేయాలని మంత్రి అధికారులకు దిశానిర్దేశం చేశారు. ముఖ్యమంత్రి పర్యటనతో హుస్నాబాద్ నియోజకవర్గానికి మరింత అభివృద్ధి అవకాశాలు లభిస్తాయని అన్నారు. మీడియా సమావేశంలో మంత్రి పొన్నం ప్రభాకర్ మాట్లాడుతూ, రాష్ట్ర ప్రభుత్వం ఏర్పాటు చేసి రెండు సంవత్సరాలు పూర్తి అవుతున్న సందర్భ ంగా ముఖ్యమంత్రి, మంత్రులు, శాసన సభ్యులు ఉమ్మడి కరీంనగర్ జిల్లా ప్రజలతో సమావేశం కావడానికి హుస్నాబాద్‌కి వస్తున్నారని తెలిపారు. హుస్నాబాద్ సభలో ముఖ్యమంత్రి విద్య, వ్యవసాయం, ఉపాధి రంగాలకు ప్రాధాన్యత ఇచ్చే కీలక ప్రకటనలు చేస్తారని తెలిపారు. అభివృద్ధి కార్యక్రమాలకు ముఖ్యమంత్రి శంకుస్థాపనలు చేయనున్నారని, ఈ పర్యటన హుస్నాబాద్ వృద్ధికి దోహదం చేస్తుందని అన్నారు. ఎన్నికల నియమా వళి ఇబ్బంది లేకపోతే గౌరవెల్లి ప్రాజెక్టు భూ నిర్వాసితులకు చెక్కుల పంపిణీ కూడా చేస్తామని



తెలిపారు. రైజింగ్ తెలంగాణ – రైజింగ్ ఇండియా దిశగా ప్రభుత్వం దీర్ఘకాలిక ప్రణాళికలతో ముందుకు సాగుతోందని మంత్రి తెలిపారు. హైదరాబాద్ భౌగోళిక పరిస్థితులు, నీటి సౌకర్యాలు, రవాణా, మౌలిక వసతులు, కాలుష్య నియంత్రణ వంటి అంశాల్లో దేశంలో అత్యుత్తమ నగరంగా ఎదుగుతున్నదని చెప్పారు. రాష్ట్ర అభివృద్ధిని 2047 విజన్‌కు అనుగుణంగా అర్బన్, సెమీ అర్బన్, రూరల్ ప్రాంతాలుగా విభజించి సమగ్ర అభివృద్ధి చేయడం లక్ష్యమని పేర్కొన్నారు.



## పోటాపోటీగా సర్పంచ్ అభ్యర్థుల నామినేషన్లు

**మునిపల్లి, డిసెంబర్ 01 (జనం సాక్షి)** సంగారెడ్డి జిల్లా మునిపల్లి మండలంలో పోటాపోటీగా సర్పంచ్ అభ్యర్థులు నామినేషన్లు దాఖలు చేశారు. కొన్ని గ్రామపంచాయతీలలో ఒకే పార్టీ కి సంబంధించిన ఇద్దరు అభ్యర్థులు సర్పంచ్ కి పోటీ చేయడానికి నామినేషన్ దాఖలు చేశారు. మునిపల్లి మండలం చిన్న చల్మెడ గ్రామం నుంచి సర్పంచ్ అభ్యర్థిగా రుద్ర గాయత్రి, బుదేరా సర్పంచ్ అభ్యర్థిగా మల్లేశం, లింగంపల్లి కాంగ్రెస్ అభ్యర్థిగా మక్బుద్ పటేల్ వార్డు సభ్యులతో కలిసి ర్యాలీగా బయలుదేరి రైతు వేదికల వద్ద నామినేషన్ సమర్పించారు.

# బుసారెడ్డిపల్లి సర్పంచ్ అభ్యర్థిగా స్వప్న నామినేషన్ దాఖలు



**మునిపల్లి, డిసెంబర్ 01(జనం సాక్షి)** సంగారెడ్డి జిల్లా మునిపల్లి మండలంలోని భూసారెడ్డిపల్లి గ్రామ సర్పంచ్ అభ్యర్థిగా మంతూర్ స్వప్న శశి కుమార్ సోమవారం నామినేషన్ దాఖలు చేశారు. వార్డు మెంబర్లతో కలిసి ర్యాలీగా బయలుదేరి సర్పంచ్ అభ్యర్థి తో పాటు వార్డు మెంబర్లు నామినేషన్లు దాఖలు చేశారు.

# గుర్జకుంట దాబాల వద్ద రోడ్డు ప్రమాదం తీవ్రగాయాలు

**చేర్యాల (జనంసాక్షి) డిసెంబర్ 01:** చేర్యాల మండలం గుర్జకుంట దాబాల (క్రాస్ రోడ్) వద్ద సోమవారం ఘోర రోడ్డు ప్రమాదం జరిగింది. గుర్జకుంట గ్రామానికి చెందిన నంగి చంద్రయ్య టూ వీలర్ పై రోడ్ క్రాస్ చేస్తుండగా కారు ఢీకొనడంతో ఈ ప్రమాదంలో చంద్రయ్యకు కాలు విరిగి, తలకు తీవ్రగాయాలయ్యాయి. వెంటనే స్పందించిన స్థానికులు ప్రమాదంలో గాయపడిన వ్యక్తిని చేర్యాల ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. సిద్దిపేట–జనగాం రహదారిపై ప్రమాదం జరగడంతో వాహనాలు బారి సంఖ్యలో నిలవడంతో ట్రాఫిక్ జామ్ తో ప్రయాణికులు, వాహనదారులు ఇబ్బందులకు గురయ్యారు. ఈ విషయంపై స్థానిక పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు.

